
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 13, జూన్ 2025 16 పేజీలు



# వయో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా న్యాయ సేవా కార్యదర్శి మాధవి లత

5లో...







**భువనగిరిభూదాన్‌పోచంపల్లి, జూన్ 12 ప్రభాతవార్త :** భూదాన్‌పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని ర్త్రాష గవర్నర్ జిష్టు దేవ్ వర్మ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో పర్యటించారు. నేత కార్మికులతో మాట్లాడమడే కాకుండా పోచంపల్లి టూరిజం టెక్స్‌టైల్స్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్తత్తులను పరిశీలించారు. ఈ సందర్బంగా కార్మికులతో ముఖా ముఖిలో చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు.

# భవిష్యత్‌లో పోచంపల్లి ఇక్కత్‌కు మరింత ప్రాచుర్యం

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

- పోచంపల్లి చీరలపై పుస్తకాల్లో చదివా.. నేడు స్వయంగా పరిశీలించడం అదృష్టం
- సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి : గవర్నర్
- కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా
- నేతన్న పొదుపు కింద రూ.2.5 కోట్ల చెక్కుల పంపిణీ
- యూర్నర్ డిపో, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరిన కార్మికులు

2 లో..

రాష్ట్ర గవర్నర్ టెక్స్‌టైల్స్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరెలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను



2 లో..

# ఎయిమ్స్‌లో పేదలకు అందుబాటులోకి.. వైద్య సేవలు

- సంవత్సరంలో పూర్తిస్థాయి వైద్య సేవలు
- ఎంపీ, ఎయిమ్స్ బోర్డు సభ్యులు డీకే అరుణ

**బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త:**
బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో పేదలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందిస్తున్నారని ఎంపీ, ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ ఆసుపత్రిలో తక్కువ ధరలకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ లో నిరుపేద కుటుంబానికి చెందిన వారు తక్కువ ఖర్చుతో చికిత్స పొందడంతో డబ్బు ఆదావుతుందని తెలిపారు. ప్రవేట్ ఆసుపత్రిలో ఎమ్మారై సేవలు

# సర్దుబాటుకు విద్యాశాఖ సమాయత్తం

- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు
- వివరాల సేకరణలో విద్యాశాఖ అధికారులు
- పకడ్బందీగా సర్దుబాటు ప్రక్రియ
- జూలై 15 నాటికి ప్రక్రియ పూర్తి కి ఆదేశాలు జారి
- కార్యాచరణకు అధికారులు చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము ఫోకస్ పెట్టింది. పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుంది. ప్రతి గ్రామంలో



2 లో..

## భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్‌కు మరింత ప్రాచుర్యం

(మొదటి పేజీ తరువాయి..)

స్వయంగా చూసి తెలుసుకున్నామని, గతంలో పోచంపల్లి చీరెలపై పుస్తకాల్లో మాత్రమే చదివానని ఇది తనకు మంచి అనుభవం అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలా మంది నిష్ణాతులైన వారు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల అవకాశాలున్నాయన్నారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యంతో పాటు మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్‌లోని ఎన్ఐటి, ఐఐటి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి మార్కెటింగ్, డిజైనింగ్, డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులతో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిఈ ఇక్కత్ సమస్యలను కూడా నేత కార్మికులు చెబుతున్నారన్నారు. ఈ రెండింటిని గుర్తించి పరిస్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతో పాటు, ఉత్పత్తి కలర్, మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడటం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్మృతి చేసేందుకు అవకాశం లేదన్నారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లైతే చేనేత కార్మికులను కాపాడిన వారమౌతామని, ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అన్నారు. హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తుల్లో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాటా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు మంచిగా ఉన్నాయన్నారు. పోచంపల్లి ఇక్కత్ చీరెలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా దేశంలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర చేనేత, జౌళీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీఇంచేందుకు రెండు సార్లు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ చేతన్న భరోసా వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి ఏటా ఇస్తున్నామని, ఇందులో భాగంగా రూ.25 వేల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరెలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అన్నారు. టెస్కో ద్వారా చేనేత మెటీరియల్స్ సేకరిస్తామని, ఈ ఏడాది పోచంపల్లి రా మెటీరియల్‌ను రూ.6 కోట్లతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శ్యాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాటాలడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరీ మణులు రావడం వల్ల పోచంపల్లిలో ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరగడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందన్నారు. రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరో సారి ప్రాచుర్యం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు యాదాద్రి భువనగిరి జిల్లాకు త్రిఫ్ట్ పథకం కింద రూ.90 కోట్ల నిధులు ఇచ్చిందని, అలాగే రుణమాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా, నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకావాలున్నాయన్నారు. పోచంపల్లిలో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని,

ముఖ్యంగా మమిళా కార్మికులు చేనేత చీరెల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. దీని ద్వారా ప్రతి నెల 15 నుంచి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయానికై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగా లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారన్నారు. వ్యవసాయ రంగానికి సహకరించినట్లుగానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందిచాలన్నారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్‌కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందన్నారు.

నేత, డయింగ్, కలర్ అన్ని రకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారన్నారు. అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యంతో పాటు జీవన ప్రమాణాలు పెరిగాయని, త్రిఫ్ట్ పథకం వల్ల తనకు రూ.2.15 లక్షలు వచ్చాయన్నారు. పిల్లల చదువుకు వినియోగించామని, అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. భారత గగన అనే నేత కార్మికురాలు మాట్లాడుతూ 30 సం.రాల నుంచి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోయాడని, నలుగురు పిల్లల్ని చేనేతపైనే ఆదారపడి ప్రతికించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందన్నారు. చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రూ.2 వేల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయన్నారు.

దీని ద్వారా ఇల్లు నిర్మించుకున్నామని, తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. మళ్లీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు. మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందన్నారు.

తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి చేకుండేదని, ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జీయో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు. తడక రమేష్ మాట్లాడుతూ చేనేతకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లిలో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు.

నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీని అరికట్లాలని, పోచంపల్లిలో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణ లక్ష్మీ పథకం కింద ప్రభుత్వం రూ.1.10 లక్షలు ఇస్తుందని, దానితో పాటు ఒక పోచంపల్లి చీర, దోతిని ఇస్తే బాగుంటుందన్నారు. ఈ సందర్బగంఅ రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మీ, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద రూ.5 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

నేతన్న పొదుపు పథకం కింద జిల్లా మొత్తంకు రూ.2 కోట్ల 15 లక్షల 25 వేల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకు ముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను, ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పన చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓఎస్‌డి భవానీ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బబురావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో పేదలకు అందుబాటులో వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

సుమారు 24 వేలు ఖర్చువుతుండగా ఎయిమ్స్ లో మూడు వేలకే ఎమ్మారై తీయడం వల్ల నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు 10 రూపాయలకే వైద్యం అందించాలన్న లక్ష్యంతో పేదలకు అందుబాటులో ఉండే విధంగా ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రతిరోజు సుమారు 2 వేల మంది రోగులకు ఓపి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎయిమ్స్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరో సంవత్సరంలో పూర్తిస్థాయిలో ఆస్పత్రి అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఇప్పటికే ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయని ఇది పూర్తి అయితే ఈ పరిసర ప్రాంత ప్రజలకు అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎయిమ్స్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా ఎయిమ్స్ సందర్శించడం జరిగిందని, ఆస్పత్రిలో ఏ విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నారు, ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎక్కడెక్కడ నుండి వస్తున్నారు వంటి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఇకముందు ఆసుపత్రిని సందర్శిస్తూ ఉంటానని తెలిపారు. ఆస్పత్రి లోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఓపి వార్డు సందర్శించి, అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏక్ పెడ్ మా కే నాంపే కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. విద్యార్థుల హాస్టల్ భవనాన్ని సందర్శించారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.పిన్ వర్గీస్, అధికారులు ఆస్పత్రి పనితీరును వివరించారు. ఆసుపత్రి వర్గాల తో పాటు స్థానిక బిజెపి నాయకులు ముందుగా స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, ఏలా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కాదురా అచ్చయ్య, రత్నపురం బలరాం, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, మహిళా మోర్చ అధ్యక్షులు బుల్లెట్ మాధురి, గుంటుపల్లి సత్యం, దయ్యాల కుమారస్వామి, వంశీ గౌడ్, ప్రదీప్ గౌడ్, కడెం పాండు, జల్లి అభిలాష్, కురిమిళ్ళ భాను, మోటి మహేష్, మల్లికార్జున్, కృష్ణ చారి, రావుల సంతు, నరసింగరావు ఉన్నారు.

## సర్దుబాటుకు విద్యాశాఖ సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ పాఠశాల ఉండాలని నిబంధనతో ముందు కెళ్తుంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశా లలను తయారు చేయాలని ఉద్దేశంతోనే ప్రభుత్వము నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ముందుగా పాఠశాలలు పున ప్రారంభం నాటికి సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 6న బడిబాట కార్యక్రమం ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే ప్రక్రియను జూలై 15 వరకు వాయిదా వేసింది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు ప్రక్రియ నిర్వహిస్తుండడంతో బడిబాట అనంతరము జూలై 15 నాటికి ఉపాధ్యాయ సర్దుబాటు పూర్తి చేయనున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉండి తక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలకు తక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలకు తక్కువ మంది విద్యార్థులు ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల నుంచి బదిలీ చేయనున్నారు. ఇంతకుముందు మండల స్థాయిలో సర్దుబాటు చేసినప్పటికీ ఉపాధ్యాయులు వెళ్లకపోవడంతో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఈసారి మాత్రం జిల్లా కలెక్టర్ల నుండి ఉత్తర్వులు జారీ చేయించి సర్దుబాటు చేసేందుకు విద్యాశాఖ నిర్ణయించింది. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు అనంతరం సర్దుబాటు చేయాలని పలు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్దుబాటు చేసేందుకు విద్యాశాఖ సమాయత్తమవుతుంది. ఒక్కొక్క పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ఉపాధ్యాయుల సంఖ్య తదితర వివరాలను మండల విద్యాశాఖ అధికారుల నుండి తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 182 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, 690 ప్రాథమిక, 78 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 3790 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. అన్ని పాఠశాలల్లో వివిధ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య, చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్యను సేకరిస్తున్నారు. ఆ తర్వాత సర్దుబాటు పూర్తి చేస్తారు. సూర్యాపేట జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు. తక్కువమంది విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నచోట తక్కువ మంది ఉపాధ్యాయులు పలు పాఠశాలల్లో ఉన్నారు. ఈ వివరాలను గుర్తించిన విద్యాశాఖ సర్దుబాటుకు సమాయత్తమైంది. ప్రస్తుతము సూర్యాపేట జిల్లాలో 1693 మంది ఎస్జీటీలు, 1787 మంది స్కూల్ అసిస్టెంట్లు, 160 మంది ప్రధానోపాధ్యాయులు, 150 మంది ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు. విద్యాశాఖ నిర్ణయించిన ప్రకారము విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలి. ఒకటి నుంచి పది మంది విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడు సరిపోతారు. 11 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారు. 61 నుంచి 90 మంది విద్యార్థులు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు, 91 నుంచి 120 మంది విద్యార్థులు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు, 121 నుంచి 150 మంది విద్యార్థులు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు, 151 నుంచి 200 మంది విద్యార్థులు ఉంటే ఆరుగురు ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండాలని విద్యాశాఖ నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఉపాధ్యా యుల సర్దుబాటు జరుగుతుంది. ఇది ఇలా ఉండగా నల్ల గొండ జిల్లాలో 868 గ్రామాలు ఉన్నాయి. 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ఎంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు తదితర వివరాలను సేకరించే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. జూలై 15 నాటికి ఉపాధ్యాయ సర్దుబాటు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ఉద్యోగం పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

దేవరకొండ, జూన్ 12, (ప్రభాతవార్త):






ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏఎస్పి పి. మౌనిక గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన మాదిన్ని కృష్ణ అనే వ్యక్తి స్వగ్రామంలోనే తన భార్యతో కలిసి టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తున్నారు. వచ్చే డబ్బులు సరిపోక తనికెళ్ళ గ్రామంలోని కొద్ది మందితో కలిసి చిట్టి పాటలు పెట్టి వసూలైన ఆ డబ్బులను ఖర్చు పెట్టుకున్నాడు. అతనికి డబ్బులు చెల్లించిన వారు డబ్బులు ఇవ్వమని ఒత్తిడి తీసుకురావడంతో తనికెళ్ళ గ్రామం నుండి పారిపోయి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణం వైయస్సార్ కాలనీలో 20 సంవత్సరాలుగా నివసించాడు. అక్కడ కూడా కొంతమందిని మోసం చేసి 2021 సంవత్సరంలో దేవరకొండ పట్టణానికి వచ్చి బిఎన్ఆర్ కాలనీలో నాళ్ళ రవి తండ్రి వీరయ్య అనే వ్యక్తి ఇంట్లో కిరాయికి ఉంటూ చుట్టుపక్కల వారితో వేణుగోపాల్ రెడ్డి అనే పేరుతో పరిచయమయ్యాడు. అలాగే ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం చేస్తున్నానని ప్రస్తుతం పీఏ పల్లి మండలం రంగారెడ్డి గూడెంలో డ్యూటీ చేస్తున్నానని నమ్మబలికాడు. 2022 సంవత్సరంలో అతను కిరాయికి ఉండే ఇంటి పక్కన వారు మూడవత్ స్వాతి భర్త మూడవత్ రమేష్, షేక్ సైదా బేగం ఆమె కుమారుడు షేక్ తబ్రేజ్ లతో పరిచయం పెంచుకొని మీకు ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో రికమండేషన్ ద్వారా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 17 లక్షలు తీసుకున్నాడు. బాధితులు ఉద్యోగం ఏదని అడిగినప్పుడల్లా సమయం పడుతుంది అని మాటలు చెప్పుకుంటూ వచ్చి చివరికి అక్కడినుండి పారిపోయాడు. మోస పోయామని గ్రహించిన బాధితులు మార్చి1 2025 లో దేవరకొండ పోలీస్ స్టేషన్ లో నిందితులపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది. ఏఎస్పి పర్యవేక్షణలో సీఐ నరసింహులు ఆధ్వర్యంలో టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో నిందితుని చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద రూ. 8 లక్షల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసును చేదించిన సీఐ నరసింహులు, ఎస్సై కోటేష్ ,పోలీస్ సిబ్బందిని ఏఎస్పి మౌనిక ఈ సందర్భంగా అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### 4.20 క్వింటాళ్ల నల్ల బెల్లం, ఒక క్వింటా పటిక పట్టివేత

డిండి, జూన్ 12, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన డిండిలో గురువారం ఉదయం డిండి పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో సారాయిని తయారు చేసేందుకు ఉపయోగించే 14 బస్తాల నల్లబెల్లం 4.2 క్వింటాల్, ఒక క్వింట పటికను స్వాధీనం చేసుకొని, ఆటో డ్రైవర్ సపావత్ సురేందర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

### ప్రకాశం జిల్లా వాసి కారులో మృతి

వలిగొండ జూన్ 12 (ప్రభాతవార్త :



వలిగొండ పోలీసులు రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా నాగారం గ్రామ శివారులో పెట్రోల్ బంక్ సమీపంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి ప్రక్కన గ్ని 08 నిగ్7008 అనే కారు ఆపి ఉండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు కారును తనిఖీ చేయగా డ్రైవర్ సీట్ లో ఒక వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. దేహాన్ని ఎస్సై యుగంధర్ గౌడ్ ఆదేశానుసారం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని జేబులో ఉన్న ఆధార్ డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా మృతుడు బండారి కృష్ణ(40) తండ్రి నరసింహారావు, గ్రామము శివరాజ్ నగర్, మండలం దర్శిని, జిల్లా ప్రకాశం వాసిగా గుర్తించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాణ్యమైన విద్యను అందించాలి: డీఈవో బిక్షపతి

హాలియా, ప్రభాత వార్త, జూన్ 12:



50 రోజుల తర్వాత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తెలిపారు. గురువారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షి తులైన, అనుభవం గల ఉపాధ్యాయ బృందం ఉంటారు కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నాణ్యమైన ,క్రమశిక్షణ కలిగిన విద్య అందుతుందని తెలిపారు. అదేవిధంగా సమాజం లోని పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేయాలని మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. అదేవిధంగా ఈరోజు పాఠశాలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాలు ,నోట్ పుస్తకాలు అందజేశారు. అదేవిధంగా ఈరోజు మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వెలిబుచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో జరిగే విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు, మూడు రోజులు రాగి జావా ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి మంచి పోషణ ఉంటుందన్నారు. అనంతరం మండలంలోని అనుముల, హాలియా, కొత్తపల్లి పాఠశాలలు సందర్శించి అక్కడ శిగిలీ సమావేశంలో పాల్గొని తగుచూచలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి, పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, సైదులు, నరసింహ రెడ్డి, రామకృష్ణారెడ్డి ,సైదిరెడ్డి, అరవింద్ కుమార్, నాగేశ్వర్, నోవా, అక్కయ్య బాబు, శకుంతల , పార్వతమ్మ, రవీందర్ ,వెంకటరెడ్డి, షాబుద్దీన్, కల్పలత, వెంకటరామిరెడ్డి, కృష్ణవేణి, అంజయ్య ,రమావత్ రవి, శ్రీదేవి, చంద్రయ్య, ముజాహితలి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సిఐగా పదోన్నతి పొందిన సతీష్ రెడ్డికి సన్మానం




**హాలియా, ప్రభాతవార్త జూన్ 12:** హాలియా పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సిఐగా పదోన్నతి పొందిన సతీష్ రెడ్డిని హాలియా మున్సిపాలిటీకి చెందిన కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాతోజు యల్లయ్య చారి , గౌరవ అధ్యక్షులు సొనగంటి సాగరాచారి, కంచోజు కృష్ణమాచారి, గౌరవ సలహాదారుడు మెరుపోజు శ్రీనివాస్ చారి , కోడిదికారి నాగార్జున బ్రహ్మచారి , బొడ్డు పల్లి వెంకట చారి సొన గంటి యుగంధరాచారి తదితరులు పాల్గొన్నారు.

### నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర జూన్ 12 (ప్రభాతవార్త



పెద్దవూర మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు దుబ్బ రమేష్ హేమలత వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులు తేజస్వి, దిలీప్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,పర్వేదుల తాజా మాజీ సర్పంచ్ దండా మనోహర్ రెడ్డి, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,పర్వేదుల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా వెంకటయ్య,ఎలిమినేటి కొండలు,వంగాల భాస్కర్ రెడ్డి,తెరా అఖిల్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,పోలోజు రమేష్ చారి,మురళి,షేక్ అబ్దుల్ కరీం, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బడిబాట ప్రాథమిక పాఠశాల ప్రారంభం

నిడమనూరు (ప్రభాతవార్త జూన్ 12



మండల కేంద్రంలోని నిడమనూరు ప్రాథమిక పాఠశాలలో నిడమనూరు దాతలు కీర్తిశేషులు భారతమ్మ ల జ్ఞాపకార్థం పాఠశాల నేమ్ బోర్డు వారి చిన్న కుమార్తె దివ్య, వినోద్ దంపతులు ఆర్థిక సహాయం చేశారు. గురువారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గుర్రం వెంకటేశం, మండల విద్యాధికారి లావూరి వెంకన్న, కాంప్లెక్స్ హెచ్ఎం గౌతమ్, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు శ్రీను కుమార్, యూస్సీ, పూర్ణిమ, స్వాతి ఎమ్మార్సీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


**NAME CHANGE**

I, Shaik abdul Razak S/o Shaik Abdul Hameed R/o H NO 22-109/1, Seetharam Nagar, Huzurnagar, Suryapet 508204 Telangana Have Changed My Name As Shaik Abdul Rajak (New Name) S/o Shaik Abdul Hameed

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన



*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు .గురువారం జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన బడిబాటలో ఆమె మాట్లాడుతూ కొల్లు పాపయ్య చౌదరి ఎంతోమంది పేద విద్యార్థుల చదువు కొరకు 12 ఎకరాల భూమి ని దానం చేసి ఎంతోమంది విద్యార్థులు చదువుకొని వారి జీవితాల వెలుగు నింపుకోవడానికి కారణమయ్యారన్నారు. ఉచిత విద్య మంచి భోజనం విశాలమైన ఆట స్థలం ఉచిత పాఠ్యపుస్తకాల తోపాటు దుస్తువు లు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని చదువుతోపాటు మెళుకువలు నేర్పుతారని తెలిపారు . ప్రవేటు పాఠశాలను కళాశాలను నమ్మి లక్ష రూపాయలు వెచ్చించి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళు ఎంతోమంది ఉన్నత శిఖరాలలో ఉన్నారని తెలిపారు . ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని నినాదాలు చేశారు. ఎంతో చరిత్ర గలిగిన హై స్కూల్ లో విద్యార్థులను చేర్చి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని ఆమె పూర్వ విద్యార్థులకు తల్లిదండ్రులకు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ డిప్యూటీ తహసిల్దార్ ప్రియదర్శిని శోభన్ మీరాజుద్దీన్ కత్తి వెంకటేశ్వర్లు శ్రీదేవి అహల్యాదేవి పర్వతాలు వి ఎల్ ఎన్ చారి వేంకటేశ్వర్లు వీరబాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి.



*కోదాడ, జూన్ 12, ప్రభాతవార్త:*

స్థానికజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో గురువారం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం చేత అందించే ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీ వంగవీటి రామారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి, గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేసి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలపాలని మున్సిపల్ కమిషనర్ రమాదేవి కోరారు. ఎండిఒ రామచంద్ర రావు మాట్లాడుతూ కోదాడ బాయ్స్ హై స్కూల్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహించడం జిల్లా స్థాయిలో ది బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. ఎంఇఓపాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ప్రారంభం రోజున నూతన విద్యార్థుల నమోదు నిర్వహించారు. పాఠశాల విద్యాభివృద్ధిని ప్రగతిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయుల అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి పాఠశాలలో జరిగిన విద్యాసంబంధ విషయాలు రిజల్ట్స్, ప్రత్యేక వసతులు సౌకర్యాలు గురించి తెలియచేశారు. ఓపెన్ టాప్ జీప్ పై జిల్లాస్థాయి టాపర్స్గా నిలిచిన విద్యార్థులు కరపత్రం ,ప్లెక్సీ , ప్లే కార్డ్స్ వాయిస్ రికార్డు, టూ వీలర్స్ తో పాఠశాల నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు ,రంగా థియేటర్ సెంటర్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించినారు.

## రెవిన్యూ సదస్సు లోభూ సమస్యల పరిష్కరించుకోవాలి

*మునగాల జూన్ 12 ప్రభాతవార్త*

భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆర్డిఓ సూర్యనారాయణ కోరారు. గురువారం ఎస్ఎంపీ రెవెన్యూ లో భూభారతి రెవెన్యూ సదస్సు లో మాట్లాడుతూ సత్వరమే భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి అన్నారు. రైతులు అవగాహనతో ముందుకు వచ్చి భూ హక్కును కల్పించుకోవాలన్నారు. గతంలో ఉన్న పెండింగ్ సమస్యల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ ఎన్ పేట రెవిన్యూ లో రైతుల నుండి 111 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అనంతరం రైతులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తుల అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*

జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ యలమర్తి రాము మాదిగ అన్నారు. గురువారం నడిగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూక పొంగు గురువయ్య, రాహుల్, నవీన్, విగ్నేష్, దినేష్, పవన్, అంజి, ఉపేందర్, కోటేష్, ప్రకాష్, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం పిల్లల భవితకు మొదటి అడుగు



*అనంతగిరి జూన్ 12 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో గల 1వ అంగన్వాడీ కేంద్రాలలో గురువారం ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పారిజాతం ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారు విద్యార్థుల తల్లులతో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పసిపిల్లల యువ క్షేమాలను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని కొనియాడారు. అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలు, విద్యతో పాటు పౌష్టికాహారం అందించబడుతుందని తెలియజేశారు. ప్రైవేటు స్కూల్లలో వేల రూపాయల ఫీజులు వసూలు చేయడం వలన పేద, మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేటు బడి వద్దు అంగన్వాడి ముద్దు అని వివరించారు. పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బాల్యం నుం కమశిక్షణతో కూడిన విద్యను భోదిస్తున్నామని తెలివారు. పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బాల్యం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పిల్లల భవితకు మొదటి అడుగు అని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వలన వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా కృషి చేస్తామని తల్లులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గుగులోతు గంగా, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ మోతి లాల్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం

*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*

మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పాలడుగు ప్రసాద్ మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, పలువురు నాయకులు ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి బాధాకరమన్నారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీగా, మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పలు కీలక పదవులను నిర్వహించారన్నారు. గ్రామ అభివృద్ధికి, పార్టీ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. మృతి తీరని లోటు అన్నారు. ప్రసాద్ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.




## పండుగ వాతావరణంలో పాఠశాలలు పున ప్రారంభం



*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు గురువారం పున ప్రారంభమయ్యాయి. పండుగ వాతావరణం లో పాఠశాలలను ప్రారంభించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఆవరణలో మామిడి తోరణాలను అలంకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బడిబాటను విజయవంతంగా పూర్తి చేయాలని విద్యార్థుల నమోదును పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వము, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*



మండలంలోని బృందావనపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని కోదాడ ఆర్టీవో సూర్యనారాయణ తనిఖీ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ఏజెన్సీల మహిళలకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బడిబాటలో ప్రతి ఒక్కరూ పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నందున విద్యార్థులు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, చైర్మన్ సరిత, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

*నడిగూడెం, జూన్ 12, ప్రభాతవార్త:*

మండలంలోని బృందావనపురం గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సు జరిగింది. కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి భూ



సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వము రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అందజేసిన తర్వాత రసీదులు తీసుకుంటున్నారు. వచ్చిన దరఖాస్తులన్నీ అదే రోజు ఆన్లైన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు

*బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నూతనంగా 113 మంది మహిళలతో మత్స్య పారిశ్రామిక మహిళ సహకార సంఘము ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ కాపీలను గురువారం కలెక్టరేట్ లో జిల్లా మత్స్య శాఖ అధికారి డి ఎఫ్ ఓ ఎం రాజారాం, ఫీల్డ్ మెన్స్ సలీం, చరణ్ చేతుల మీదుగా సంఘ అధ్యక్షురాలు కట్టబాలమని ప్రధాన కార్యదర్శి ఇటికాల శ్రీలత కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, వెంకీర్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూస జహంగీర్, ప్రధాన



కార్యదర్శి కుంభం సాలయ్య, ఉప అధ్యక్షులు ఆరె గోపాల్ డైరెక్టర్లు కట్ట రమేష్, బోళ్ల అంజయ్య, మారమోని పోచయ్య, మారమని స్వామి, ఇటికాల శంకరయ్య, తలారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# దేశాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాడమే మోడీ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త*



::ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో ఆవాహన కల్పిస్తూ గ్రామ స్థాయిలో ప్రజలకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని రాష్ట్ర సమస్తా గత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, మాజీ శాసనసభ్యుడు పి ధర్మారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా చంద్రశేఖర్ తివారి, ధర్మారావు హాజరై బిజెపి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రపంచ దేశాలు మోడీ వైపే చూస్తున్నాయని, నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందడమే వారి యొక్క లక్ష ్యం అని అన్నారు. శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కన్వీనర్ లు పట్నం కపిల్, ఆలే చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్, పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేషం, చందుపట్ల వెంకటేశ్వర్లు, ధనంజయ్, నర్ల నర్సింగ్ రావు, గూడూరు సూర్యనారాయణ రెడ్డి, పడల శ్రీనివాస్, సిఎన్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, భువనగిరి మండల అధ్యక్షుడు చీర్కా సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూతబడిన పాఠశాలలు పు:న ప్రారంభం



*బీబీనగర్, జూన్ 12 ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని పాఠశాలలో వేసవికాలం సెలవుల అనంతరం గురువారం పునర్ ప్రారంభమయ్యాయి. పాఠశాలలు అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు స్వాగతం పలికే విధంగా ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని మూతపడిన ప్రాథమిక పాఠశాలలు మహదేవపురం, పెద్ద పలుగు తండా, లక్షీ ్మదేవి కూడా తిరిగి తెరిపించారు. మహదేవపురంలో ఐదు మంది విద్యార్థులు పెద్ద పలుగు తండాలో 13 మంది లక్షీ ్మదేవి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 14 మంది విద్యార్థులు చేరినట్లు గురువారం ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి తెలిపారు. బీబీనగర్, కొండమడుగు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు మక్త అనంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను పంపిణీ చేశారు. ఆ యొక్క కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఇందిర, గుమ్మడి ఉమాదేవి, డాక్టర్ రామరాజు నాయకులు దండెం ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త :*

వయోవృద్ధులను చులకన భావంతో చూడరాదని, బాల కార్మికులతో పనులు చేయించడం నేరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత అన్నారు. గురువారం భువనగిరి మండలం చీమలకొండూరులోని బెజ్జ లక్ష ్మయ్య ఫౌండేషన్ వయో వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి, వయోవృద్ధులకు కల్పిస్తున్న వసతులు ,వారికి కావాల్సిన న్యాయ సహాయం అంశాలపై తగు సూచనలు చేసారు. వయో వృద్ధుల పట్ల చులకన భావం చూపరాదని, వారి సంరక్షణకై చట్టాలు, హక్కులు ఉన్నాయని ఆశ్రమం నిర్వాహకులకు తెలియచేసారు. అనంతరం ప్రపంచ బాల కార్మిక నిషేధ దినోత్సవమును పురస్కరించుకొని చీమలకొండూరులోని కోళ్ల ఫారంను సందర్శించి అందులో కూలి పనిచేస్తున్న వారిని విచారించి



వారి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని సూచించారు. బాలలు దేశ సంపద అని, బాలల ను పనిలో ఉంచుట నేరమని, చట్ట ప్రకారం శిక్షార్హులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు మల్లేశం, రాంబాయి పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, జూన్ 12 ప్రభాత వార్త:*

నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిరైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాండురంగ చారి ప్రకటనలో తెలిపారు. జూన్ 05 2025 వరకు డిజిటల్ సంతకంతో పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల20 లోపు అన్ని క్లస్టర్ రైతు వేదికలో సంబంధిత పత్రాలు జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలన్నారు.

## పంటల మార్పిడితో అధిక దిగుబడులు

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాత వార్త:*

రైతుల పంటల మార్పిడి వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వి సునీత, కే వాణిశ్రీ, సుజాత లు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం క్లస్టర్ అంకిరెడ్డిగూడెం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ సుజాత లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ కోతులు, పందుల వలన జరిగే పంట నష్ట నివారణ పద్ధతులను వివరించారు. అడవి పందుల నివారణకి సోలార్ ఫెన్సింగ్ అలాగే ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జ, ఆముదం వేసుకోవచ్చునని, కోతుల నివారణకి కాకర, మిరప ప్రత్యామ్నాయ పంటలుగా పండించుకోవచ్చునని తెలిపారు. డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడడం, అవసరమేరకు రసాయనాలను వినియోగించడం, సాగునీటిని ఆదా



చేసుకోవడం, పంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణ రక్షి ంచడం గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చకుండా ఎరువుగా ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ వరిలో సమగ్ర సస్యరక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ వ్యవసాయ విస్తరణ అధికారి టి ఉమామహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారికి నోటీసులు జారీ,

*చౌటుప్పల్, జూన్ 12 ప్రభాత వార్త:*

_మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం 20 వార్డు బంగారుగడ్డ లో పురపాలక మేనేజర్ శ్రీధర్ రెడ్డి తమ సిబ్బందితో తిరుగుతూ ట్రేడ్ లైసెన్సులు తీసుకోని వారికి నోటీసులు జారీ చేశారు. తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. 10వ వార్డు బీసీ కాలనీ నందు మహిళా సంఘం సభ్యులతో, కాలనీ వాసులతో కలిసి చెత్తను కాల్చివేయరాదని, తప్పకుండా మున్సిపల్ వాహనానికి వేసి తమ ఆరోగ్యాలు కాపాడుకోవాల్సిందిగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీసీ కాలనీలోని ఓహెచ్ఎస్ ఆర్ నీళ్ల ట్యాంక్ దగ్గర క్లోరినేషన్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఎంపీ ఈటల రాజేందర్ కు ఘన స్వాగతం

*చౌటుప్పల్, జూన్12 ప్రభాత వార్త:*

భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నల్లగొండ బిజెపి జిల్లా కార్యాలయంలో అమృతకాలం వికసిత భారత్, సేవా, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల మోడీ పాలనపై మేధావులతో ఇష్టాగోష్టి కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం చౌరస్తా వద్ద బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మూలమాలలు శాలువాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక శంకరయ్య, జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు యాదయ్య, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, పిల్ల బుచ్చయ్య, కడారి ఐలయ్య, రాధారపు సత్తయ్య, లగ్గొని పాండు, గట్టు మొగులయ్య, భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కాకులారం మల్లారెడ్డి, పదాధికారులు పాల్గొన్నారు.



# వినూత్న ప్రచారం...ప్రవేశాలకు శ్రీకారం

**చింతపల్లి,12జూన్,ప్రభాతవార్త:**
వినూత్న ప్రచారాలతోటే పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలకు శ్రీకారం చుట్టిందని కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టి మండలంలోనే అత్యధిక నూతన అడ్మిషన్లు పొందిన పాఠశాలగా గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. అడ్మిషన్లకోసం వేసవికాలంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించి,గ్రామస్తులు ఉదయమే ఉపాధిహామీ పనులకు వెళుతుండటంతో వారి చెంతకే వెళ్లి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పిస్తూ,ప్రైవేట్ కార్పోరేట్స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన





అందుతుందని వివరించామన్నారు. నైపుణ్యంగల ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తారని తెలియజేశారు. లక్షల రూపాయలు పోసి ప్రైవేట్‌లో చదివించేకన్నా అన్నీ ఉచితంగా అందిస్తున్న సర్కార్‌బడిలో చేరాలని కోరారు. ఇందులో భాగంగా గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఓపెన్ ఛాలెంజ్‌పేరిట తమ పాఠశాల విద్యార్థులతో ప్రైవేట్ స్కూల్ పిల్లలు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ లో పోటీ పడాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకంటే బాగా చదవితే రూ. 2వేలు నగదు బహుమానం ఇస్తామని,లేదంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోషల్‌మీడియాద్వారా, బడిబాట కార్యక్రమాల ద్వారా చాలెంజ్ చేసి 33నూతన అడ్మిషన్లు రావడం ఎంతో సంతృప్తినిస్తుందని నారాయణరెడ్డి తెలిపారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి సర్కార్ బడికివచ్చేలా చొరవ చూపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య, ప్రణిత, ఆశరాణి, రాధ, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

**చింతపల్లి,12జూన్,ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయాలని వెంకటేశ్వరనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కృష్ణమ్మ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా విటినగర్ హైస్కూల్లో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



విద్యార్థులను క్రమంగా పాఠశాలకు హాజరు అయ్యేటట్లు చూడాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఇంటివద్ద ఎలాంటి పనులు చెప్పకుండా, వారు చదువుపై దృష్టిపెట్టేలా చూడాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు ప్రశాంతవాతావరణంతోపాటు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చదువుకునేటప్పుడు విరామం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. విద్యాప్రగతికి వారధిగా మారాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు డ్యుయల్ డెస్క్, నోట్‌పుస్తకాలు, రెండు జతల దుస్తులు, రుచికరమైన భోజనం ఉంటుందన్నారు. ఇంటిదగ్గర విద్యార్థులకొరకు తల్లిదండ్రులు గంట సమయం కేటాయించాలన్నారు. బడిలో వారు నేర్చుకున్న సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాబృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట



## ...చిన్నారులకోసం చైతన్యర్యాలీ

**గట్టుప్పల్,12జూన్,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడీ బాట పేరుతో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించింది. మునుగోడు ప్రాజెక్టు సిడిపివో లావణ్యకుమారి నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లావణ్యకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో రెండున్నర సంవత్సరాల నుంచి 6సంవత్సరాలలోపు చిన్నారులు తప్పనిసరిగా చేరాలన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ ద్వారా అందే పోషకాహారం, వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన ఎగ్ బిర్యాని వంటి నూతన మెనూ అందించడం జరుగుతుందని, ఇది తల్లుల్లో కూడా ఆసక్తిని పెంచిందని ఆమె పేర్కొన్నారు. పిల్లల ఆహారంలో పోషకాహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందే సేవలపై తల్లులకు అవగాహన కల్పించడం, పిల్లలను పూర్తిస్థాయిలో అంగన్వాడీకి పంపేలా ప్రోత్సహించడంకోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో వెంకటమ్మ, సూపర్వైజర్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎండి షరీఫ్, ఆశ కార్యకర్త వేదవతి, అంగన్వాడీ టీచర్లు రమ, జయలక్ష్మి, మంజుల, సృజన, అంజి, ఆయాలు ముత్తమ్మ, లక్ష్మమ్మ, చిన్నారులు, గర్భిణీస్త్రీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జానపద కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

**హుజూర్ నగర్ రూరల్,జూన్12,ప్రభాతవార్త:**
తెలంగాణా లోని జానపద కళాకారుల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్ పాండే అన్నారు. గురువారం హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఉమ్మడి నల్లగొండ ,ఖమ్మం ,వరంగల్ భూపాలపల్లి జిల్లా ల కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేద వృద్ధ కళాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి కళాకారుల పెన్షన్ మంజూరు అయ్యి పెన్షన్ రాని వారందరూ ఆయనకు మెమరాండం అందజేశారు ఈ సందర్భంగా మురళీధర్ దేశ్ పాండే మాట్లాడుతూ పెన్షన్ రాని కళాకారుల సమస్యను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కళాకారుల సమస్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో



కళాకారులు ఒరుగంటి కొమరయ్య, యరగాని రామస్వామి గౌడ్, మోర్తాల సీతారాంరెడ్డి, జగన్నాథరెడ్డి, చలినమ్మ, యరగాని గురవయ్య, టీ భిక్షం ,దొంతగాని సత్యనారాయణ, దొంత గాని వెంకటేశ్వర్లు, పూర్ణ, గోపాలం, ఈశ్వరమ్మ, బెజవాడ నాగమణి ,మీగడ అంజయ్య, తోట పుల్లయ్య, కప్పల లక్ష్మయ్య ,గాలి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## రాజగోపాల్‌రెడ్డి అడుగుజాడల్లోనే మా ప్రయాణం

### ...గట్టుప్పల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రావుల రమేష్

**గట్టుప్పల్,12జూన్,ప్రభాతవార్త:**



మునుగోడు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శి అని, ఆయన చూపిన దిశలోనే పయనిస్తామని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రజలకోసం నిరంతరం అందుబాటులో ఉంఏ నాయకుడిగా నిరూపించుకున్నారని, ప్రజా సమస్యలపై ఆయన నిబద్ధతను తాము ఆదర్శంగా తీసుకుంటున్నామని రమేష్ తెలిపారు. పేదల గళాన్ని ప్రతినింధించే పార్టీగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆయనకు మంత్రిపదవి ఇవ్వకపోతే ఇది మునుగోడు ప్రజలకు మరో అన్యాయం చేసినట్టే అని ఈ సందర్భంగా రమేష్ మరో కీలక వ్యాఖ్య చేశారు. పార్టీకి అంకితంగా పని చేసే, ప్రజల్లో గౌరవం ఉన్న నాయకుడిని వంచించడం సరైందికాదని, ఆయనకు న్యాయం జరగాలన్నదే పార్టీ కార్యకర్తల సంకల్పమని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి నేతృత్వాన్ని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పూర్ణంగా వశ్వసిస్తుందని ,ఆయనతోనే పార్టీ బలపడుతుందని రావుల రమేష్ స్పష్టం చేశారు.

## ఎస్పీఆర్ పాఠశాలపై ఎంఈవోకు ఫిర్యాదు



**కొండమల్లేపల్లి,12జూన్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎస్పీఆర్ పాఠశాలపేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుం డా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా పాఠశాలపై వెంటనే తగు చర్యలు తీసుకో వాలని ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్(ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ వినోద్ నాయక్ గురువారం కొండమల్లేపల్లి ఎంఇఓ రామావత్ నాగేశ్వర్‌రావుకు ఫిర్యా దు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒవక పాఠశాల గుర్తింపు కలిగి ఉండి అదే పాఠశాలపేరుపై కాకుండా ఎస్పీఆర్ పేరిట అడ్మిషన్లు నిర్వహిస్తూ విదార్థులు, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి మోసగిస్తూ అక్రమ అడ్మిషన్లు చేసిన పాఠశాలతోపాటు, యాజమాన్యంపై తగిన చర్యలు తసుకోవాలని ఎంఈవోకు ఫిర్యాదు పత్రం అందజేసినట్లు తెలిపారు.

## కామేపల్లి లో ప్రారంభమైన ఏరువాక..

**కామేపల్లి, జూన్ 12 ప్రభాత వార్త:**
ఒకవైపు మృగశిర కార్తె ప్రారంభమైంది. మరో వైపు వాతావరణం చల్లబడింది. దీంతో ఏరువాక ప్రారంభమైం ది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావి స్తున్న రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తెల్లవారుజాము నుంచే రైతు లు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. మెట్ట భూములను దుక్కులు దున్ని విత్తనాలు పెడుతున్నారు. కామేపల్లిలో గురువారం క్షేత్రస్థాయిలో మండల వ్యవసా య అధికారి బి. తారా దేవి రైతులు, వ్యవసాయ కూలీల తో కలిసి పత్తి విత్తనాలను భూమిలో పెట్టారు. విత్తనాలు విత్తు విధానంలో అనుసరిం చాల్సి న పద్ధ తులపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి క్షేత్రస్థాయి లో పర్యటించడమే కాకుండా రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి విత్తనాలు విత్తు కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. తొలుత వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో రైతులు నాణ్యమైన విత్తనాల ను ఎంచుకోవాలని, కొనుగోలు లో తగిన జాగ్రత్తలు పాటించా లని, నకిలీ విత్తనాలు కొనుగో లు చేసి నష్టపోవద్దని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. నకిలీ విత్తనాలు, అపరిచిత వ్యక్తుల పట్ల రైతన్నలు తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, రామదాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మ్రోగిన బడి గంట...

## పున: ప్రారంభమయిన పాఠశాలలు

## విద్యార్థులందరినీ బడి బాట పట్టించాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 12** చదువు మనిషికి ప్రాపంచిక జ్ఞానాన్ని అందించడంతో పాటు యుక్తాయుక్త విచక్షణను నేర్పిస్తుంది. ఎవరి జీవితాన్ని వారే తీర్చిదిద్దుకునే మార్గాన్ని చూపిస్తుందని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.గురువారం పాఠశాలల్లో నూతన విద్యా సంవత్సరం ఆరంభం సందర్భంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా ఆధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మేటి మానవ వనరులను సృష్టించడం ద్వారా దేశాభివృద్ధికి చదువే చోదకశక్తి అవుతుందని మనమందరం గుర్తించాలి. నూతన విద్యాసంవత్సరం ఆరంభమవుతున్న నేపథ్యంలో ఏ ఒక్క చిన్నారీ బడికి దూరం కాకుండా ప్రతి పౌరుడు, ప్రభుత్వం మరియు విద్యాశాఖ సహా అందరం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు మరియు తల్లి,తండ్రులు పనుల్లో నిమగ్నమైన పిల్లలను తిరిగి



బడిబాట పట్టించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో భాగంగా తొలి రోజు సందర్భంగా విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం విద్యార్థులకు ఏకరూపవదుస్తులు,నోటు పుస్తకాలు, అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, కొంపెల్లి సైదులు, బింగి శ్రీను, మిర్యాల గోవర్ధన్, వాడ రాజు రెడ్డి, సోమనబోయిన మధు, సోమన బోయిన అంజయ్య , జెల్ల రమేష్, కోడి మార్కండేయ, ఈపూరి వెంకటేశ్వర్లు, గాదె పాండు, బింగి సాయిరాం,గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, వి0ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 12*



భవిత కేంద్రాల్లోని ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు (ఐఈఆర్పీ) ఎంతో ఓర్పు నేర్పులతో మానసిక అవసరాలు ఉన్న పిల్లలతో మమేకమై వారిని సాధారణ పిల్లలుగా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు ఎమ్ఎస్ఓ చరిత రెడ్డి.గురువారం నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి ఉమేశ్ మరియు ఐఈఆర్‌పిలతో కలిసి సందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే శారీరక, మానసిక వైకల్యాలకు వైద్యం అందించేందుకు.. కనీస సామర్థ్యాలు సాధించేందుకు వీలుగా పాఠశాల విద్యాశాఖలో అంతర్భాగంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశారనీ వీటిల్లో పిల్లలకు చదువు, ఆటపాటలు నేర్పించి సాధారణ పిల్లలుగా మార్చేందుకు ప్రయత్నిస్తారు. వైకల్యం గల పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తారు. పాఠశాల సంసిద్ధతా కార్యక్రమాలను నిర్వహించి.. సామర్థ్యాలు సాధించిన వారిని రెగ్యులర్ విద్యార్థుల్లో మిళితం చేస్తారని అన్నారు. స్వల్ప వైకల్యంతో బాధపడుతున్న వీరంతా తల్లిదండ్రుల ద్వారా భవిత కేంద్రాలకు వస్తున్నారు.వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఆమె అన్నారు.భవిత కేంద్రంలోని విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన కలర్ పెన్సిళ్ళు, పెట్ బోర్డులు వంటివాటిని అందించారు.వటిని ఉపయోగించేటప్పుడు విద్యార్థులకు సరైన సూచనలను అందిస్తూ మరింతగా చైతన్య పరచాలని అన్నారు.అనంతరం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్కడి అంగన్‌వాడి కేంద్రాన్ని సంర్శించారు.




## బడిబాట కార్యక్రమంలో నోట్ బుక్స్ స్కూల్ యూని యూనిఫామ్ లు పంపిణీ

### మున్సిపల్ చైర్ పర్సన్. రజిత. శ్రీనివాస్ గౌడ్




**నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 12** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ మరియు విద్యార్థినిలకు స్కూల్ యూనిఫాం పంచుటకు శాసన సభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మున్సిపల్ కౌన్సిలర్ లు గాజుల సుకన్య , బానోతు వెంకన్న రాచకొండ సునిల్ మరియు మండల ప్రత్యేక అధికారి డాక్టర్. కిరణ్ , యంపిడీవో , యం.ఈ.వో నాగయ్య. మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

*కట్టంగూర్, జూన్ 12, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కట్టంగూరు మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహులు పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనం దించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదిని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే వీరేశం సహకారంతో తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, మాజీ ఎంపీపీ రెడ్డి పల్లి వెంకటమ్మసాగర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దోరేపల్లి పద్మ, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు, ఇన్‌చార్జి హెచ్ఎం కొంక ఆంథోని, గఫూర్, చిన్ని శ్రీనివాస్, విజయ్‌కుమార్, మహాలక్ష్మి, నీరజ, సునంద పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు



**డిండి, జూన్ 12, ప్రభాతవార్త** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం అమలు లో భాగంగా నిర్వహిస్తున్న వెన్యూ సదస్సు గురువారం రోజున మండల పరిధిలోని కామేపల్లిలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రెవెన్యూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గ్రామస్తులు గ్రామంలోని 15 సంవత్సరాల క్రితం పట్టా భూములుగా ఉన్న 50 మంది రైతులవి సుమారు 250 ఎకరాల వరకు పట్టాగా ఉన్న భూములు ఇరిగేషన్ శాఖకు బదిలీ కావడం వలన ఆ యొక్క రైతులు భూమి హక్కులను కోల్పోయారు. ఈ రోజున జరిగినటువంటి రెవెన్యూ సదస్సులో 50 మంది రైతులందరూ ఉమ్మడిగా దరఖాస్తు ఫారం సమర్పించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అంబటి ఆంజనేయులు రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలను పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సుజనా పావని, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, జూనియర్ అసిస్టెంట్ లు నరేందర్, జగతి, శ్రీను, వెంకటేష్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలి- ఈటెల

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 12** బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన సాధించిన విజయాల గురించి ప్రజలకు వివరించడానికి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొనడానికి నల్గొండ విచ్చేసిన మాజీ మంత్రివర్యులు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేంద్ర ను బిజెపి నాయకులు బెక్కంటి గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించి పార్టీ సమర్థించిన నాయకుల గెలుపుకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

## వల్లాల ఆదర్శ పాఠశాలలో టిజిటి సైన్స్ పోస్ట్ కు దరఖాస్తుల స్వీకరణ

### ప్రిన్సిపాల్ కృష్ణమోహన్



**శాలిగౌరారం. ప్రభాత వార్త. జూన్ 13** శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో 6 నుండి 8 తరగతులకు సైన్స్ గంటల ప్రాతిపదికన (టీటీగీ) బోధించుటకు, టిజిటి సైన్స్ పోస్టొకీగా ఉంది, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 16 తారీఖు వరకు దరఖాస్తు చేసుకోగలరు మరియు అదే రోజున డెమో, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసుకోవడం జరుగుతుంది గమనించగలరు ఈ పోస్ట్ కు అర్హతలు:బి.యస్సీ,బి.యిడిటెట్ పరీక్ష లో ఉత్తీర్ణులై ఉండాలిపత్రికా ప్రకటన విడుదల చేసి ప్రిన్సిపాల్ కృష్ణమోహన్

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 12*



రోడ్డు ప్రమిర్యాలగూడ కు చెమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం నార్కట్‌పల్లి శావారులో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడెం కు చెందిన ఎస్‌కె.అమీర్ తండ్రి అబిద్ వయసు 23 సంవత్సరాలు, అను అతను, అతని స్నేహితుడు ఎస్‌డి.షోయబ్ ఇద్దరు కలిసి టిజి05ఎ8037 నంబర్ గల స్కూటీ పై హైదరాబాద్ నుండి బయలుదేరి మిర్యాలగూడకు వెళుతూ మార్గమధ్యలో నార్కట్పల్లి గ్రామ శివారులోని ఎన్ హెచ్ 65 రోడ్డు పక్కన గల త్రిపుర హోటల్ వద్దకు సుమారు మధ్యాహ్నం ఒంటిగంట 20 నిమిషాల సమయంలో వెళుతుండగా ఆ సమయంలో నిజామాబాద్ నుండి భద్రాచలం వెళ్ళు టిఎస్ 16జెడ్ 0255 నంబర్ గల ఆర్టిసి బస్సు డ్రైవర్ స్కూటీని ఢీకొట్టగా స్కూటీ నడుపుతున్న షేక్ అమీర్ స్కూటీ మీద నుండి కింద పడిపోయాడు. ఆర్టీసీ బస్సు యొక్క ఎడమవైపు వెనుక టైరు తల మీది నుండి పోగా తల పగిలి అక్కడికక్కడే షేక్ అమీర్ చనిపోయినాడు. స్కూటీపై వెనుక ఉన్న సయ్యద్ సోయాబ్ కు ఎలాంటి గాయాలు కాలేదు అని మృతుని బాబాయి మహమ్మద్ రఫీ ఫిర్యాదు చేయగా నార్కట్పల్లి ఎస్సై డి. క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ పట్టించుకోని సీఎం

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

### విద్యారంగంపై సమీక్ష కూడా చేయలేని ముఖ్యమంత్రి...

**నల్గొండ టౌన్ జూన్ 12, ప్రభాత వార్త:** నల్లగొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం ఆకారపు నరేష్ అధ్యక్షతన పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు హాజరై మాట్లాడుతూ.. ఈరోజు నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం విద్యార్థులకు పాఠశాలలు సంక్షేమ హాస్టల్ గురుకు లాలు అనేక సమస్యలతో స్వాగతం పలుకుతూ మరో విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థి లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్య రంగంపై సమీక్ష కూడా చేయలేని పరిస్థితిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుల ముందు పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టళ్లకు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు 6 నెలల కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు అద్దె చెల్లించకపోవడంతో గురుకుల భవనాలకు తాళాలు వేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాటలు కోటలు దాటాయి తప్ప ఆచరణ గడప దాట లేదన్నట్లు ఉందని అన్నారు. నల్లగొండ జిల్లాలో 219 ప్రభుత్వ పాఠశాలలు




మూసి వేస్తున్నారని, అనేక పత్రికల్లో టీవీ ఛానల్లో వస్తున్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక ప్రభుత్వ పాఠశాలను మూసి వేయను అని స్వయంగా ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు నీటి మూటలేనా అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలను మూసివేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నల్గొండ జిల్లాలో ఇప్పటికీ 2 లక్షల పాఠ్యపుస్తకాలు రావాల్సి అవసరం ఉందని తక్షణమే విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కోరే రమేష్, బుడిగ వెంకటేష్, రవీందర్, కిరణ్, జగదీష్, జగన్, వీరన్న, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 15, 16 తేదీల్లో సిపిఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

*నల్గొండ టౌన్ జూన్ 12, ప్రభాతవార్త:*




జూన్ 15, 16 తేదీల్లో నల్గొండ ఎఫ్సిఐ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిపిఎం నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9 జరుగుతున్న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ గ్రామీణ బందులో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వ్యవసాయ పనులు ముమ్మరమైన రైతు భరోసా రైతు ఖాతాలో జమ చేయకకపోవడం సిగ్గుచేటని అన్నారు. 2 లక్షల రుణమాఫీ 50 శాతం మంది రైతులకు కూడా అమలు జరగలేదని వెంటనే రైతు రుణమాఫీ అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతులు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, పార్టీ నిర్మాణం కార్యక్రమం ఇటీవల జరిగిన అఖిలభారత మహాసభ నిర్ణయాలు కర్తవ్యాలు తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం బోధించడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ నియోజకవర్గ పరిధిలోని సిపిఎం శాఖ సభ్యులు శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, తదితరులు ఉన్నారు.

## నల్గొండ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి గా గోపనబోయిన రామలింగయ్య ఎన్నిక

*హాలియా, ప్రభాత వార్త, జూన్ 12:*



ఇటీవల హైదరాబాదులో జరిగిన మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో హాలియా పట్టణానికి చెందినగోపనబోయిన రామలింగయ్య ముదిరాజును మెపా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినట్లు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామలింగయ్య మాట్లాడుతూ విద్యా ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తున్న మెపా కార్యక్రమాలు నచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నానని, జాతి బిడ్డల శ్రేయస్సు కొరకు జిల్లాలో అందరితో కలిసికట్టుగా రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమాలు చేస్తానని అన్నారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రామలింగయ్య లాంటి ముదిరాజ్ మేధావులను కలుపుకొని మెపా రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని ముదిరాజు యువత మెపా లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు రామలింగయ్యకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో మెపా నల్గొండ జిల్లా అధ్యక్షులు కట్ల సైదులు, మహేందర్, రామాంజనేయులు, శ్రీకాంత్, సాయి, రామ ప్రగ్నేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా బూరుగు తిరుమలేష్ గౌడ్

*కట్టంగూర్, జూన్ 12, ప్రభాతవార్త*



కట్టంగూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన కమిటీకి తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాతాకుల అంజయ్యలు నియామక పత్రాన్ని అందజేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా మండలంలోని ఈదులూరుకు చెందిన బూర్గు తిరుమల్లేష్ గౌడ్ ఎన్నికగాక, ప్రధాన కార్యదర్శిగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన శ్రీపాదనంద కుమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా దెందె సైదులు (చెరువు అన్నారం), కార్యదర్శులుగా గోపని వెంకన్న గౌడ్ (రసూల్ గూడెం), కడమంచి వెంకటేశం (నారగూడెం), సహాయ కార్యదర్శిగా గాజుల బిక్షం (చెరువు అన్నారం), నిమ్మనగోటి యాదయ్య (దిగినవెల్లి), కోశాధికారిగా నిమ్మనగోటి సత్యానారాయణ (మునుకుంట్ల) ఎన్నికయ్యారు.




## కంకణాలపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట

*జూన్ 12 ప్రభాతవార్త తిప్పర్తి*



తిప్పర్తి మండలంలోని కంకణాల పల్లిలో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట. కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ ప్రణతి. అంగన్వాడి టీచర్ సునంద లు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో తల్లులు కమిటీ సమ భావన సంఘాలు గ్రామ సమైక్య సంఘాలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు వారు మాట్లాడుతూ ఈనెల 10 నుండి 17 వరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగానే గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను బడిలో చేర్పించి వారి విద్యకు పునాదులు వేయాలన్నారు. అదే విధంగా గ్రామంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని రక్తహీనత లోపం లేకుండా ఐరన్ సంబంధిత ప్రోటీన్లు పోషకాలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తల్లుల కమిటీ సభ్యులు బాలింతలు గర్భిణీ స్త్రీలు గ్రామస్తులుపాల్గొన్నారు

## ఖాజీ రామారంలో అమ్మ మాట అంగన్వాడి బాట“కార్యక్రమం

*నల్గొండ రూరల్ మండలం జూన్ 12, ప్రభాతవార్త:*



నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లో గురువారం“అమ్మ మాట అంగన్వాడి బాట“ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధరా చారి హాజరై మాట్లాడుతూ..ఐదుసంవత్సరాలకు పిల్లలను అంగన్వాడికి పంపించాలని, విద్యకు తొలి అడుగు అంగన్వాడి కేంద్రం అని అన్నారు. బడి ఈడు పిల్లలను బళ్ళల్లో చేర్పించి వారికి విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బొల్లెద్దు పూయమ్మ, కోసం ఉపాధ్యాయ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలుకు సన్మానం

**నిడమనూరు ప్రభాత వార్త జూన్ 12** నిడమనూరు మండలంలోని బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షురాలు పెందోటి. శిరీష ను గురువారం నల్లగొండలో జరిగిన బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ నిడమనూరు బిజెపి మండల అధ్యక్షురాలు ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ బిజెపి ఇంచార్జ్ కంకణాల నివేదిత నల్లగొండ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# బరేడు పిల్లల్ని బడికి పంపించండి



**అనంతగిరి జూన్ 12 ప్రభాత వార్త:**
ప్రైవేటు పాఠశాలల్లో లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజ్ఞపాటవ పోటీలకు ఒత్తిడి లేని శిక్షణ ప్రభుత్వ బడులల్లో ఇస్తున్నట్లు ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు.గురువారం మండల పరిధిలోని గోంద్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా పునః ప్రారంభం అయ్యాయనీ ఆయన అన్నారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షి ంచుకోవాలని కోరారు.సర్కారు బడిలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేకుండా విద్యార్థి కేంద్రీకృత విధానంలో మెరుగైన విద్యాబోధన నేర్పిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేలా వారి తల్లిదండ్రులకు ప్రోత్స హించాలని సూచించారు.నేడు విద్యారంగం వ్యాపార వస్తువుగా మారిందని, కొనుక్కునే వాడికే విద్య అందుబాటులోకి వచ్చిన ఫలితంగా పేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం అవుతున్నారని వారు అన్నారు.ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడమే కాకుండా ఉచిత పాఠ్య పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.సర్కారు బడిలో సన్నబియ్యంతో కూడిన రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనం,రాగి జావా వారానికి మూడు కోడిగుడ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియం లో బోధిస్తూ నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా ప్రగతిని అంచన వేస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూన్నట్లు తెలిపారు.గ్రామంలోని బడియిడు పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ తద్వారా సమగ్ర గ్రామాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి

**చింతపల్లి,12జూన్,ప్రభాతవార్త:**
రెండున్నరేళ్లనుంచి 5ఏళ్ల పిల్లలవరకు అంగన్వాడీ కేంద్రాలకు ఆకర్షితులయ్యేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిడిపివో సక్కుబాయి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం అమ్మమాట, అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చింతపల్లి ప్రాజెక్టు పరిధి కిష్టరాయినిపల్లి అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో అమ్మ మాట–అంగన్వాడీ బాట కార్యక్రాన్ని నిర్వహించి,పురవీధులగుండా ర్యాలీ నిర్వహించి



అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో సక్కుబాయి హాజరై మాట్లాడుతూ మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీకేంద్రాలకు పంపించాలని సూచించారు.చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు వారితో అక్షరాలను సులభంగా గుర్తు పట్టేలా విద్యను ఆటపాటలతో నేర్పించనున్నట్లు తెలిపారు.అంతేకాక చిన్నారులు రక్తహీనత,పౌష్టికాహారంలోపం అధిగమించేందుకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. 3సంవత్సరాలు నిండిన పిల్లలగృహ సందర్శనచేసి అంగన్వాడీకి పంపించాలని కోరారు.రెండున్నరేళ్లనుంచి ఐదేళ్ల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాలకు ఆకర్షితులయ్యేలా అవగాహన కల్పించేందకు చర్యలుతీసుకుంటున్నట్టు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వనమాల,అలివేలు,కరుణ, వజ్రమ్మ,ఆయాలు కవిత,సత్తమ్మ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూమి సేకరణకు రైతులు సహకరించాలి:ఆర్డీవో

**చింతపల్లి,12జూన్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వర్మాల గ్రామంలో సర్వే నెంబర్ 173 రైతులు భూ సేకరణకు సహకరించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి కోరారు.గురువారం భూసేకరణ నోటిఫికేషన్లు పేర్లు వచ్చిన రైతులు భూమిని చదును చేస్తుండటంతో రెవెన్యూ అధికారులు సమాచారం మేరకు గ్రామానికి చేరుకొని గ్రామంలోని బాధిత రైతులతో మాట్లాడారు.ప్రభుత్వ భూ అవసరాల నిమిత్తం భూమిని పునరావాసం నిర్మాణం కింద భూ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని రైతులు భూమిని చదును చేయడం కారణంగా నష్టపోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని,భూ



సేకరణకు రైతులు సహకరించి ప్రభుత్వం అందిస్తున్న పరిహారాన్ని తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ భూమి స్వీకరణకు తాము సిద్ధంగా ఉన్నప్పటికీ,భూమికి భూమితోపాటు సరైన పరిహారం అందించాలని డిమాండ్ మండల కేంద్రానికి భూమి సమీపంలో ఉండటంతో ప్రభుత్వం ఇస్తున్న పరిహారం పెంచాలని కోరారు.ఈ విషయమై కలెక్టర్తో మాట్లాడేందుకు కొంతమంది రైతులను నల్లగొండ కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళతామని ఆర్డీవో హామీ ఇచ్చారు.ఆయన వెంట తహసీల్దార్ రమాకాంత్ శర్మ,ఆర్ఐ రామారావు,రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**...జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్**

**చండూరు రూరల్,12జూన్,ప్రభాతవార్త:**
బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులకు పిలుపునిచ్చారు.గురువారం బడిబాటను బోడంగిపర్తి గ్రామంలో ప్రారంభిం చారు. ప్రభుత్వపాఠశాలలో చదివిన విద్యార్థిని ,విద్యార్థులే ఈ గ్రామంలో డాక్టర్లు,ఇంజనీర్లుగా, రాజకీయనాయకులుగా ఎదిగారన్నారు. మంచికంటిఎడ్యుకేషన్ట్రస్ట్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని వసతులతో కలిగి ఉందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇలాంటి



పాఠశాలలో మంచి ఆటపాటలతో కూడిన ఉపాధ్యాయ బృందం ఉండటం అభినందనీయమన్నారు.పాఠశాలలో 500పై మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ బహుమతుల ప్రధానోత్సవం చేశారు.అనంతరం పాఠశాలలో ఉన్న మౌలిక



వసుతులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఇప్పటికే 111 అడ్మీషన్లు చేశారు.జెసివెంట మంచికంటి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం,తదితరులు ఉన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి, జూన్ 12 ప్రభాతవార్త**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అధికారులు రైతు రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి రసీదును అందజేయాలని, రైతు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు 15 గ్రామాల్లో 710 దరఖాస్తులు వచ్చినట్లు, ఇబ్రహీంపూర్ లో 23,కోనాపూర్ లో 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ లు జహంగీర్, రఘురామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ కు గురై పాడి ఆవు మృతి

**రాజాపేట, జూన్ 12 ప్రభాతవార్త**
రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన బూరుగు రాజిరెడ్డి కొడుకు బూరుగు నర్సిరెడ్డికి సంబంధించిన పాడి ఆవు గురువారం విద్యుత్ శాఖకు గురై మృతి చెందింది. వ్యవసాయ భాయి వద్ద ట్రాన్స్ ఫార్మర్ వైర్లు కిందికి వేలాడుతుండడంతో ఈ ఘటన జరిగింది. పాడి ఆవును రక్షి ంచబోయే క్రమంలో రైతు నర్సిరెడ్డి మృత్యువాత నుండి బయటపడ్డాడు. సుమారు లక్ష రూపాయల విలువైన పాడి ఆవు మృతి చెందిందని రోధిస్తూ చెప్పాడు. విద్యుత్తు అధికారుల నిరక్ష ్యమ్లే కారణమని గ్రామస్తులు ఆరోపించారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రావణ్ కుమార్ జయంతి వేడుకలు



**హుజూర్ నగర్ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:**
దివంగత యువజన కాంగ్రెస్ నాయకుడు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ జయంతి వేడుకలు దిల్ యువసేన అధ్వర్యం లో గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, యువజన నాయకుడు కస్తాల దిల్ లు కస్తాల శ్రావణ్ కుమార్ కేక్ ను కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ వార్డు కౌన్సిలర్ గా అభివృద్ధికి కృషి చేసి, రోడ్డు ప్రమాదంలో మరణించిన కస్తాల శ్రావణ్ లేకపోవ డం చాలా బాధాకరం అని అన్నారు. మున్సిపాలిటీలో, పట్టణం లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమా లను అమలు చేసి నికార్సయినా కాంగ్రెస్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కు కృషి చేయాలని కోరారు. శ్రావణ్ కుమార్ జన్మదిన సందర్భంగా పేదల కు అన్నదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటే శ్వర్లు, ఐ ఎన్ టి సి నాయ కులు మేళ్లచెరువు ముక్కంటి, గంజి శివ, గొట్టిముక్కల రాములు, కందుకూ రి రాము, కొత్తూరు క్రాంతి కుమార్, ములకలపల్లి రాంబాబు, కోలపూడి యోహన్, గొట్టే వెంకట్ యాదవ్. సోమ గాని ప్రదీప్, అను భాయ్, రషీద్. కిరణ్ తదితరులు పాల్గొ న్నారు.

# ఈటల ను సన్మానించిన నరేందర్రెడ్డి

**చండూరు,12జూన్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లాలో జరిగిన బెజెపి కార్యకర్తల ముఖ్య సమావేశానికి హాజరైన మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ను గురువారం బిజెవైంఎం రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి నరేందర్రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్రెడ్డి,పిల్లి రామరాజు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేలా కృషి చేయాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పలు సౌకర్యాలను వినియోగించుకొని, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాలను వివరిస్తూ అందరి భాగస్వామ్యంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేలా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి వి.లీల అన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలోని దుబ్బా క్వార్టర్స్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి 1వ తరగతి విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, మెరుగైన విద్యను అందించడంతోపాటు ప్రభుత్వం అందిస్తున్న పలు సౌకర్యాలను వారికి అందేలా చూడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేసి బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేరేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఎంఈఓ. రవి నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహిస్తున్న ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న ( శుక్రవారం) అంగన్వాడీ కేంద్రాల ద్వారా అర్హులైన విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించి వారికి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్న ట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని మూతపడిన పాఠశాలలను తెరిపించడంతోపాటు, బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారాప్రభుత్వ పాఠశాలల కల్పించే వసతులను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాయక్, ఉపాధ్యాయులు రాంనర్సయ్య, శివశంకర్, వెంకట్రాం తదితరులున్నారు. పండుగ వాతావరణంలో పాఠశాల పునః ప్రారంభం.... 2025 2026 విద్యాసంవత్సరానికి గాను పాఠశాల విద్యాశాఖ రూపొందించిన అకడమిక్ క్యాలెండర్ అనుసరించి ఈనెల 12న ( గురువారం) మండలంలోని అన్ని




యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు పండుగ వాతావరణంలో పునః ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల బలోపేత మే లక్ష్యంగా గత విద్యా సంవత్సరం పాఠశాలలు ముగిసే సమయంలో వినూత్నంగా రూపొందించిన ముందస్తుపు బడిబాట కార్యక్రమం ని కొనసాగింపుగా ఈనెల 6 నుండి 19 వరకు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్దిష్ట కార్యాచరణ పై రూపొందించిన ప్రణాళిక ప్రకారం ప్రజా భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ బృందం నిర్దేశించిన కాలమానం ప్రకారం కరపత్రాలతో ఇంటింటి ప్రచార నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న పలు సౌకర్యాలు, ఆంగ్ల మాధ్యమం తదితర అన్ని రకాల వనరులపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ఏడాది పదవ తరగతి వార్షిక ఫలితాల స్ఫూర్తితో విద్యాపరంగా మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అర్హులైన పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడంతోపాటు, బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా చేపట్టిన చర్యల్లో భాగంగా పాఠశాలలను సుందరంగా ఆకర్షిణియంగా అలంకరించి పండుగ వాతావరణంలో పునః ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.

## పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోనినీలాయి గూడెం ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కుర్ర వెంకన్న గురువారం నాలుగు బహూకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ సక్రు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా గతంలో ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన దాత పిల్లలు పాఠశాల అభివృద్ధి సహకారం అందిస్తామని ఫ్యాన్లను బహూకరించడం అభినందనీయమన్నారు. పాఠశాలల మౌలిక వసతుల కల్పన కొరకు దాతలు ముం దుకు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగయ్య ఉపాధ్యాయులు ప్రవీణ్, మహేందర్, రూప్సీ తదితరులున్నారు.

## అంగన్ వా డీ సేవలను సద్వినియో గం చేసుకోవాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియో గం చేసుకోవాలని దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం మూడో రోజు సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన పేరెంట్స్ డే సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల నుండి 5 ఏళ్లలోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని, ఆయా కేంద్రాలలో వారికి అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ స్కూల్ విద్య ప్రాధాన్యతలను వివరించారు. చిన్నారులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఆటపాటలతో వారి ఆలోచన మేధో శక్తిని పెంపొందించేందుకు ప్రీ స్కూల్ అందిస్తున్న సామాగ్రి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రీ



స్కూలు అనంతరం రెగ్యులర్ స్కూల్లో వారిని చేర్పించేలా మానసికంగా సన్నద్ధం చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించి లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ బడిబాట కార్యక్రమం లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి, టీచర్లు నేతి శైలజ మంగమ్మ, ఏళ్లే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

*అడ్డగూడూరు, జూన్ 12 ప్రభాత వార్త:*

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు అడ్డగూడూరు వెంకట్ ఎస్ఐ. వెంకట్ రెడ్డి తెలిపారు. మోత్కూరు మండల పరిధిలోని సదర్శాపూర్ గ్రామం నుండి గురువారం ఉదయం బొడ్డుగూడెం వైపుకు ఇసుక తరలిస్తున్నట్లు అడ్డగూడూరు పోలీసులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు బొడ్డుగూడెం సమీపంలో పోలీసులు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సదర్ షాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పల్లెర్ల శ్రీనును హెడ్ కానిస్టేబుల్ వెంకన్న విచారించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను తహసిల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేసే దిశలో భాగంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అర్హులైన ప్రతివారికి ఇండ్లిస్తా తామని ఏఎంసి వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గురువారం హౌసింగ్ ఏఈ సంధ్యతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి సహకారంతో రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధితో పాటు, సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందుతాయన్నారు. ఇందిరమ్మఇండ్ల జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందవద్దని తదుపరి జాబితాలో వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ



సర్పంచ్ చిలుక స్వప్న జానారెడ్డి, నాయకులు ధూళిపాల రామచంద్రయ్య, నరోత్తం రెడ్డి, జనార్ధన్ గౌడ్, మట్టారెడ్డి, మల్లేష్, రాములు, పెద్ద వెంకటయ్య,పరిక సైదులు పంచాయతీ కార్యదర్శి లింగం రాధిక తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని బడాయిగడ్డ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు.

## వైభవంగా సరస్వతి విద్యాలయంలో అక్షరాభ్యాసం:

*ఆత్మకూరు(ఎం) జూన్ 12 ప్రభాతవార్త:*



సరస్వతి విద్యాలయం పునఃప్రారంభం సందర్భంగా గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమన్ని వైభవంగా నిర్వహించారు. సరస్వతీ విద్యాలయంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా పండితులు బ్రహ్మశ్రీ మూటకొండూర్ కార్తీక్ శర్మ మంత్రోచ్ఛరణాల మధ్య తల్లిదండ్రులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తౌర విష్ణు, ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ, సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించి అన్నారు. సామూహిక అక్షరాభ్యాస వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యజమాన్యం చిన్నారులకు పండ్లు, పలకలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమిరిసెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి , ఉపేంద్ర, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం

*భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త*

:భూ సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసు కువచ్చిందని, రైతులు రెవెన్యూ సదస్సులకు పూర్తి ఆధారాలతో రావాలని తహసిల్దార్ అంజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నందనం, చందుపట్ల గ్రామంలో భూభారతి చట్టంపై అవగాహన కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించి రైతులకు పలు రకాల సూచనలు చేశారు. నందనం గ్రామంలో ప్రజల నుంచి 23 దరఖాస్తులు, చందుపట్ల గ్రామంలో 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్, ఆర్ ఐ సైదా, ఆర్ ఐ బలరాం, సీనియర్ అసిస్టెంట్ లోకేందర్ రెడ్డి, పాండు, రైతులు పాల్గొన్నారు.



# బిజెపి విధానాలు దేశ ఐక్యతకు విఘాతం..

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:*

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నిర్ణయాలు విధానాలు దేశ ఐక్యతకు విఘా తం కలిగించేలా ఉన్నాయ ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలో ని శ్రీ లక్ష్మీ ్ర ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమా వేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగం తూట్లు పొడుస్తూ మత రాజ్యాం గాన్ని, మత విధానాలను అమల్లోకి తెస్తున్నారన్నారు. దేశంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి అనేక పోరాటాల ద్వారా సాధిం చుకున్న హక్కులను దేశంలో బిజెపి ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ ఎస్ ఎస్ ఎజెండానే బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దేశంలో ఓట్ల కోసం మోడీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య వైశ్యామ్యాలు చూస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంన్ని నిర్మూలిస్తామని అడవుల్లో నరమేధం సృష్టిస్తూ మావోయిస్టులను కాల్చి వేస్తు న్నారన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ నేతలు చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులు చేయడం అమానుషమ న్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే పాకిస్తాన్ తో చర్చలు జరుపు తామని ప్రకటించిన మోడీ దేశ పౌరులైన మావోయి స్టులతో ఎందుకు శాంతి చర్చలకు సిద్ధం కావట్లేదని ప్రశ్నించారు. బిజెపి తప్పుడు పద్ధతులను ప్రశ్నించే నేతలపై మేధావులపై దేశద్రోహం కేసులు పెడుతు అణిచివేయాలని చూస్తున్నా రన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో జరిగిన అవకతవకలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు విమర్శలు చేసుకుంటూ కాలయాపనతో ప్రజా సంక్షేమం మరిచారన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించాలని డిమాం డ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిం టినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రైతాంగానికి వెంటనే రైతు భరో సా రైతుల ఖాతాలో జమ చేయా లని కోరారు. పాలస్తీనాపై ఇజ్రా యిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపా లని డిమాండ్ చేస్తూ ఈనెల 17న దేశవ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమాలు నిర్వ హించాలని సిపిఎం కేంద్ర కమిటీ నిర్వహించిందని అన్నారు. ఈ సంద ర్భంగా సోషల్ మీడియా!! ప్రాధాన్యత సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, నయా ఉదార వాద విధానాలు అనే అంశంపై కార్మిక సంఘం నాయకులు శివ కుమార్, భవిష్యత్ కర్తవ్యాలు క్లాసులను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పార్టీ నేతలకు కార్యకర్తలకు బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారపు పాండు మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట రెడ్డి, దుగ్గి బ్రహ్మం, కందగట్ల అనంతప్రకాష్, షేక్ యాకూబ్, కొదమగుండ్ల నగేష్, వట్టెపు సైదు లు, మండల కార్యదర్శులు పోషన బోయిన హుస్సేన్, మాలోత్ బాలునాయక్ సిరికొండ శ్రీను, తంగళ్ళ వెంకట చంద్ర, శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా రేపాకుల మురళి, చిన్నం వీర మల్లు తురక వీరయ్య, నర్సింగ్ లింగ మ్మ, రేపాకుల వీరస్వామి ఇందిరాల త్రివేణి, నకినబోయిన వీరబాబు, శంభ య్య, పాశం వీర బాబు, పంగా వెంకటి, దుగ్గి వేణు మీసాల వీరబాబు, ఇంటి తిరపయ్య ముసిని శంభయ్య, ఉపతల గోవిందు ,కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఈడ్పుగంటి





*హుజూర్ నగర్ రూరల్, జూన్12, ప్రభాతవార్త:*

ఇటీవల టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియమితులైన ఈడ్పుగంటి సుబ్బారావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,భారీ నీటిపారుదల, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ లమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి లను హైదరాబాద్ లోని వారి నివాసాల్లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. పార్టీ కి తాను సేవలను గుర్తించి తనకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి భాద్యత లు అప్పగించినందు కు కృతజ్ఞతలు తెలిపారు. వారికి బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఐ ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ , బల్దూరి శ్రీనివాస్ శ్రీధర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## విద్యాసామర్థ్యాలను పెంపొందించుకోవాలి: డిఇఓ



*నేరేడుచర్లజూన్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న మెరుగైన బోధన మౌలిక సౌకర్యాలను వినియోగించుకుని విద్యాసామర్థ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కోరారు, పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజు గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉచిత దుస్తులతో పాటు పుస్తకాలు, నోట్ పుస్తకాలు మధ్యాహ్నభోజనం ఉచితంగా అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తారని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి విద్యాసామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు చేయుతనందించాలన్నారు, పాఠశాలల ప్రారంభమైన రోజే విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, నోట్ పుస్తకాలు దుస్తులను అందిచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యం అన్నారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులు, పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మదు, ఇంపాక్ట్ ట్రైనర వీరవెల్లి శ్రీలత, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి నటరాజ్, వెంకట్, ఉపాధ్యాయులు వీరబాబు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, నాగమణి, బానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, రాంమ్మూర్తి, బాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి...



*నేరేడుచర్ల జూన్ 12 ప్రభాతవార్త*

మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 3వ వార్డులో తడి చెత్త పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అసలే వర్షాకాలం కావడంతో నీరు నిల్వ చేరి వాటిలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. వాటి ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అనంతరం మురుగు కాల్వలు పూడిక తీయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్ పి లు, మెప్మాలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఊరచెరువును కాపాడలని వినతి

*నేరేడుచర్లజూన్ 12 ప్రభాతవార్త*

పెంచికల్ దిన్న గ్రామంలోని ఊర చెరువును ఆక్రమణ దారుల నుంచి పరిరక్షి ంచాలని గురువారం రెవెన్యూ సదస్సు లో తహసీల్దార్ సురిగి సైదులుకు చెరువు సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని పలుమార్లు దరఖాస్తు చేసుకున్న పట్టించుకోవడం లేదని, ఇప్పటికైన ఉన్నతాధికారులు చొరవతీసుకోని చెరువును సర్వే చేయించి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. నీటి విస్తీర్ణం తగ్గి పేద మత్స్య కారులకు చేపల పెంపకం తగ్గిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని, తాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయని, పశువులకు త్రాగునీరు దొరక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. వినతి ప్రతం ఇచ్చిన వారిలో చెరువు సంఘం సభ్యులు ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ నాగయ్య, యామగాని లచ్చయ్య, వెంకటకృష్ణ, రాంబాఉబ, సోమ్మ, సత్యం, సురేశ్,

## ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన 41 వాహనాల వేలం



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త*

:హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో వివిధ నాటు సారా, బెల్లం, పట్టిక సరఫరా చేస్తూ సీజ్ చేయబడిన 47 వాహనాలకు గురు వారం వేలం పాట జిల్లా ఎక్సైజ్ అధి కారి శ్రీ ఆర్.లక్ష్మా నాయక్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఇందులో 41 వాహనాల వేలం లో ప్రభుత్వం ఈ వాహనాలకు నిర్ణయించిన ధర రూ 4.59 లక్షలు కాగా జిఎస్టితో కలుపు కొని మొత్తం రూ 9.78 లక్షలు ప్రభుత్వానికి చలానా ద్వారా ఆదా యం సమకూరిందని జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ తెలిపారు. అలాగే ఈ వాహనాల లో 6 వాహనా లు కొనుగోలుకు ఎవరు ముందుకు రాకపోవడంతో వీటిని తిరిగి మరొక సారి వేలం నిర్వహించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ జిన్నే. నాగార్జున రెడ్డి, ఎక్సైజ్ ఎస్సైలు సిబ్బంది, వేలం పాటలో పాల్గొన్న స్థానికులు, వ్యాపారులు పాల్గొన్నారు

## అట్టహాసంగా పాఠశాల లు పునర్ ప్రారంభం

*మునగాల జూన్ 12 ప్రభాతవార్త*

వేసవి సెలవుల అనంతరం మండలంలో గురువారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లు అటహా సంగా పునర్ ప్రారంభమయ్యాయి పలు వురు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థులు నిరంతరం కష్టపడి నప్పుడే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చు అన్నారు. ప్రతి వి ద్యార్థి చదువు పట్ల ఏకాగ్రత శ్రద్ధతో పాఠ్యాం శా లను చదవాలన్నారు. తొలుత ఆయా పాఠ శాల లో ప్రార్థన చేయించారు. ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయులు గ్రామాల్లో బడిబాట చేప ట్టారు. నారాయణగూడెంలో గ్రామంలో అంగన్వాడి ప్రభుత్వ పాఠశాల టీచ ర్లు సిబ్బంది ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు సూపర్వైజర్ సరిత పంచాయతి సెక్రటరీ రజిత మాట్లాడుతూ అంగన్వాడీ కేం ద్రంలో చిన్నారులకు చదువు నేర్పించ డంతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించి రుచికరమైన భోజనంతో సరైనవిద్యాబోధనంఅందిస్తార న్నారు.

## నూతన విద్యా సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎంఈఓ



*రాజాపేట, జూన్ 12 ప్రభాతవార్త*

నూతన విద్యా సంవత్సరం 2025 26 మొదటి రోజు గురువారం మండలంలోని పుట్టగూడెం తండా ప్రాథమిక పాఠశాలలో వేడుకల్లో మండల విద్యాధికారి చందా రమేష్ పాల్గొన్నారు. ఉదయం ప్రార్థన సమయానికి వెళ్లిన ఎంఈఓ రెండు గంటల పాటు పాఠశాలల్లోనే గడిపారు. ప్రధానోపాధ్యాయులు సటావట్ రాజు, ఉపాధ్యాయ బృందం సౌందర్య, క్రాంతి లతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించి సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలని కోరారు. నిత్యం పాఠశాలకు హాజరై మంచిగా చదువుకొని గ్రామానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎంఈఓ కోరారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి తగు సూచనలు ఇస్తూ గ్రామ పెద్దలు దాతల సహకారం తీసుకోవాలని చెప్పారు.. పాఠశాల మైదానాన్ని, నీటి ట్యాంకును, మధ్యాహ్న భోజనం, రికార్డులను ఆయన పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం మొదటి రోజు పాఠశాల ప్రారంభం సందర్భంగా పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణ,తరగతి గదులలో పచ్చని తోరణాలు, పూలమాలలు ప్రత్యేకంగా బెలూన్లను ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. ఎంఈఓ చందా రమేష్ మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు.

## చౌక ధర దుకాణాలను సందర్శించిన తహసిల్దార్

*ఆలేరు జూన్ 12 ప్రభాతవార్త*



క్తేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆలేరు పట్టణ కేంద్రంలోని చౌక ధర దుకాణాలను తాసిల్దార్ వి ఆంజనేయులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం, సాయంత్రం రెండు సమయాల్లో రేషన్ కార్డుదారులకు సరుకులను అందజేయాలన్నారు. ప్రతి రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచందర్, నిర్వాహకులు వంగరి శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు

## 20వ తేదీలోగా రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి : ఏవో పద్మ

*రాజాపేట జూన్ 12 ప్రభాతవా ర్త*

ఈనెల 20వ తేదీలోగా రైతు భరోసా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. గురువారం ఆమె విలేకరులకు వివరాలు చెబుతూ ఈనెల 5వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని పాసుపుస్తకం జిరాక్సులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, నామిని జిరాక్స్ లు జతచేయాలని ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గతంలో రైతుబంధు వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఏవో చెప్పారు.

## ఎన్. ఎఫ్. బి. ఎస్. కోసం దరఖాస్తు చేసుకోవాలి

*రాజపేట జూన్ 12 ప్రభాతవార్త*

ఎన్ ఎఫ్ బి ఎస్ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎవరైన కుటుంబ యజమాని, యజమానురాలు చనిపోయినట్లయితే ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం ద్వారా ప్రభుత్వ సహాయముగా ఇరవై వేలు అందించబడుతాయని వివరించారు. వెంటనే తహసిల్దార్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని డెత్ సర్టిఫికెట్, !!చనిపోయిన వారి ఆధార్ కార్డు, కుటుంబము యొక్క రేషన్ కార్డు,చనిపోయిన వారి కుటుంబసభ్యుల ఆధార్ కార్డులు, అఫిడవిట్, !!కులధ్రువీకరణ పత్రము, !!బ్యాంకు అకౌంట్ జతచేయాలని 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాల లోపుగా గల వారు అర్హులని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మూడు నెలల రేషన్ బియ్యం రేషన్ దుకాణాలలో ఇవ్వబడతాయని లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని తహసిల్దార్ చెప్పారు.

## అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ పంపిణీ



*రాజాపేట, జూన్ 12 ప్రభాతవార్త*

మ్తహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధతో అంగన్వాడి చిన్నారులకు మెనూలో మార్పు చేయగా వారానికి రెండుసార్లు ఎగ్ బిర్యానీ కొత్త మెనూ గురువారం రాజాపేట మండల కేంద్రమైన రాజపేట గ్రామంలోని 4 అంగన్వాడీ కేంద్రాలు కలిసి ఒకే చోట ప్రారంభించారు. చిన్నారులందరికీ ఎగ్ బిర్యానీ భోజనం అందించే కార్యక్రమాన్ని రాజాపేట సెక్టార్ సూపర్వైజర్ రమణ పిల్లలకు వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లో భోజనం చేసే గర్భిణీ బాలింతలు కూడా ఎగ్ బిర్యానీని భోజనం చేశారు. వారందరూ మెనులో మార్పు చేయటం చాలా సంతోషంగా ఉందని ఎగ్ బిర్యానీ చాలా రుచికరంగా ఉందని తల్లులు, పిల్లలు అంగన్వాడీ టీచర్లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మ్మ,పార్వతి, భారతి, చంద్రకళ, ఆయా విజయ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు. పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ట్రాక్టర్ల నిర్వహణ మోయలేమంటూ తాళపు చెవులు అప్పగింత

*రాజాపేట, జూన్ 12 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ల నిర్వహణ ఆర్థిక భారం మోయలేమంటూ పంచాయతీ కార్యదర్శులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఇన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 23 గ్రామపంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు ట్రాక్టర్ల తాళపు చెవులను మండల పరిషత్ కు అప్పగించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నట్లు నిధులు మంజూరి కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాల అవుతున్నట్లు కార్యదర్శులు చెప్పారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరిన్ని నిర్ణయాలు తీసుకొని ఉన్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు హెచ్చరించారు.

## చల్లూరు, సింగారం లలో అధిక ఫిర్యాదులు

*రాజాపేట, జూన్ 12 ప్రభాతవా ర్త*



భూభారతి రెవెన్యూ సదస్సులు గురు వారం రాజపేట మండలంలోని చల్లూరు, సింగారం గ్రామాలలో జరిగాయి. రైతులు ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేసి రసీదులు పొందారు. సింగారం గ్రామంలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత బృందం రెవెన్యూ సదస్సులో పాల్గొనగా చల్లూరులో నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం భూభారతి దరఖాస్తులు స్వీకరించారు. ఏ ఆర్ ఐ నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ లు రాజశేఖర్, ఆనంద్ కుమార్, సురేఖ, రికార్డు అసిస్టెంట్ కే. శీను, బీ. లక్ష్మి మ్మ, భూభారతి ఆపరేటర్ కే. చంద్రశేఖర్ , ఔట్సోర్సింగ్ శ్రీనివాసు, నాయబ్ తాసిల్దార్ బృందంలో ఎమ్మారై సీనియర్ అసిస్టెంట్ ఎస్పి రమేష్, ఎం. పి. ఎస్. ఓ. ఈ. శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వి ఉపేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ ఏ. రవీందర్, రికార్డ్ అసిస్టెంట్ కే. సరస్వతి, టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ ఎస్. రాజశేఖర్, అవుట్సోర్సింగ్ జి. స్వామి తదితరులున్నారు.




## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం



*...ఆలేరు జూన్ 12 ప్రభాతవా ర్త*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో పలు వార్డు, గ్రామలలో స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ బి సీ మెంబెర్ ఎగ్గిడి శ్రీశైలం,సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, ఉదయ్,జెట్టా సిద్దులు, ఎండీ సలీం,మహిళా పట్టణ అధ్యక్షులు పాము అనిత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,కొన్నే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పోరాట ఫలితమే గంధమల్ల రిజర్వాయర్

*రాజాపేట, జూన్ 12 ప్రభాతవార్త*

సిపిఐ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా గంధ మల్ల రిజర్వాయర్ కట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గురువారం ఆ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో సాగుకు గోదావరి జలాలు పారడానికి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. సిపిఐ పార్టీ పోరాట ఫలితంగా గంధమల్ల రిజర్వాయర్ ను సాధించుకోవడం హర్షించదగిన విషయం అన్నారు. రిజర్వాయర్ 1.40 టీ ఎంసి ల నుండి ఐదు టీఎంసీలుగా గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని సిపిఐ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చెస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22న, మండల మహాసభ బేగంపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు రాజయ్య, చిగుర్ల లింగం, బాహుపేట వెంకటయ్య, మంగ ఐలయ్య, కర్నాటి రాజేష్, మంగ ఐలయ్య, ఇంజ హేమలత, గొల్లూరి రాములు, బాల నర్సయ్య పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*తుర్కపల్లి , జూన్ 12 ప్రభాతవార్త*

ప్తర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శాస్త్రవేత్తలు హిందూధర్ రెడ్డి, డాక్టర్ ప్రసూన లు అన్నారు. గురువారం పెద్దతండ, పల్లె పహాడ్, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. యూరియాను తగినంత వాడుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని, రసీదులను భద్రపరుచుకోవాలని, చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. మహిళలకు పోషకాలు సరియైన ఆహారం ఆవశ్యకతపై మహిళలకు విద్యార్థినిలకు వివరించారు. ఈ

# సమస్యల పరిష్కారానికి రైతుల వద్దకు అధికారులు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు రెవిన్యూ అధికారులు వస్తారని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఆధారాలతో రెవిన్యూ సదస్సులలో రైతులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామం లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం రైతులకి ఎంతగానో మేలు జరుగుతుందని, రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలమర్రి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు ద్వారా 169 ధరఖాస్తులు సమర్పించారని అదనపు కలెక్టర్ తెలిపారు. తదుపరి అధికారులు క్షేత్ర స్థాయి లో అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. పిల్లలమర్రి గ్రామంలోని రేషన్ దుకాణంను అదనపు కలెక్టర్ సందర్శించి జిల్లాలోని 610 రేషన్ షాప్ లకి 17,577 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం వచ్చినందున ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని చివరి లబ్ధిదారునికి సన్న బియ్యం అందేలా జూన్ 30 వరకు పంపిణి



చేయటం జరుగుతుందని ప్రజలకి సూచించారు. సన్న బియ్యంను వంట చేసుకుంటున్నారా, అన్నంనాణ్యత బాగుంటుందా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వేసవి సెలవు అనంతరం పునః ప్రారంభం అయినాయి కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా చేయాలని అన్నారు. పిల్లలకి అందించే పోషక ఆహారం లో నాణ్యత పాటించాలని, పిల్లలకి మంచిగా విద్య నేర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ శ్రీధర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల

*తుంగతుర్తి, జూన్ 12. ప్రభాతవార్త,*

పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల మండల ఉత్తమ పాఠశాలగా ఎంపికయింది. బుధవారం సూర్యాపేట లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి వెంకట రామ నరసమ్మ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 202425 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు, నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు, మంచి ఫలితాలు సాధిస్తు, విద్యార్థుల సర్వతోముఖాబివృద్ధికి కృషి చేసి ప్రథమ స్థానంలో నిలిచినందున తుంగతుర్తి మండలంలో ఉత్తమ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, తుంగతుర్తి



మండలవిద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, నిమ్మన బోయిన నవీన, బండారు భవాని, జీడిఅనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 12, ప్రభాతవార్త:*

ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణంలో గల ప్రభుత్వ నెంబర్.2 ఉన్నత పాఠశాల ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సందర్శించి విద్యార్థులకు స్వాగతం తెలుపుతూ వారితో మమేకమై మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, మిఠాయిలు, పూలు అందించి స్వాగతం తెలిపారు. బాలల చదువులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి, బాలలను బడికి పంపాలి అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధ రోజున పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తూ పౌరులు సన్మార్గంలో నడవాలని మంచిని బోధిస్తూ పోలీసుగా మేము కూడా ఉపాధ్యాయునీ వలె పని చేస్తున్నాము అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం



అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ యం. ఉదయ శ్రీ గారు, సీఐ రాజశేఖర్, ఎస్సై ఏడుకొండలు, సాయిరాం, పాటశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుంది

*తుంగతుర్తి . జూన్ 12. ప్రభాతవార్త:*

పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని గురువారం మండల కేంద్రంలోని జడ్. పి. హెచ్. ఎస్ బాలి కల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో



అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని అన్నారు. విశాలమైన తరగతి గదులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, సైన్స్ ల్యాబ్ ,గ్రంధాలయాలు, స్త్రీ, పురుషులకు వేరు వేరు మూత్రశాలలు ,మరుగుదొడ్లు ఉన్నాయని అన్నారు. ఉదయము సాయంత్రము వేల ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయని. దీంతోపాటుగా ఉచిత పాఠ్య పుస్తకాలు ,రెండు జతల యూనిఫాం మరియు మధ్యాహ్న భోజనం కూడా లభించునని. తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకుపుష్పగుచ్ఛాలు ఇచ్చి బడిలోకి ఆహ్వానిస్తున్న ఎంఈఓ

*తుంగతుర్తి . జూన్ 12. ప్రభాతవార్త:*



2025!!2026 విద్యా సంవత్సర పునఃప్రారంభం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోయిని లింగయ్య మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి పాఠశాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ, పాలకుర్తి ఎల్లయ్య ,రవీందర్, ఆంజనేయులు అంగన్వాడి టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## స్కూల్ పిల్లలకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు.

*తిరుమలగిరి జూన్ 12 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా నూతనంగా పాఠశాలకి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలు చల్లుతూ పాఠశాల లోపలికి ఆహ్వానించడం జరిగింది. గురువారం రోజు నూతన విద్యార్థులు 20 మంది హాజరైనారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు కే అశోక్ రెడ్డి తెలిపారు మా మీద నమ్మకంతో పిల్లల తల్లిదండ్రులు మా స్కూలుకి పంపిస్తున్నారని గతంలో కన్నా ఈ సంవత్సరం 150 మంది విద్యార్థిని విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ తీసుకొని పాఠశాలకు వస్తున్నారన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫారాలు కూడా ప్రభుత్వ పాఠశాలలో అందుతాయని వారు అన్నారు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తొండలో భూభారతి రెవెన్యూ సదస్సు.

*తిరుమలగిరి జూన్ 12 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో గురువారం నాడు భూభారతి రెవిన్యూ సదస్సు , నిర్వహించడం జరిగింది భూమి సమస్యలు పరిష్కారం కోసమే ఈ భూభారతి రెవెన్యూ సదస్సులు అని తాసిల్దార్ హరిప్రసాద్ అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎలాంటి భూ సమస్యలు ఉన్నవారు సదస్సులు అనంతరం ఆఫీసు వద్ద అర్జీలు ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ ఐ సుజిత్ రెడ్డీ జూనియర్ అసిస్టెంట్లు అనిత, అశోక్, సుభద్ర, రికార్డు అసిస్టెంట్లు చందు, వినోద్, అజయ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా పోస్టర్లు ఆవిష్కరణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



అంతర్జాతీయ 11వ యోగ ఉత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్ను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎంహెచ్వో తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు యోగ, ధ్యానంతో మానసిక ప్రశాంతత ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడంతోపాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. ఈ నెల 21వ తేదీన సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో చంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నునావత్ కుమార్ ,డాక్టర్ బి రామకృష్ణ ,డాక్టర్ విజయ సారథి, డాక్టర్ రాంప్రసాద్, యోగ శిక్షకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా శిధిలావస్థ ఇళ్లలో నివసించ రాదు

## మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్



సూర్యాపేట టౌన్, జూన్ 12, ప్రభాతవార్త: 100 రోజుల ప్రణాళికలో భాగంగా 11వ రోజు సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు రాయిని గూడెం సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు అయిన మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలము దృష్ట్యా శిథిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షి త ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షి చు కోవాలి అని .. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్థలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్ ,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , యాదగిరి ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం



నాగారం జూన్ 12 ప్రభాతవార్త: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై వస్తున్నా అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీడియో ఎడిటింగ్ ల ద్వారా ఎమ్మెల్యేను మానసికన్న కుంగతీసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి మంత్రుల సహకారంతో ఇప్పటివరకు 1500 కోట్ల అభివృద్ధి పనులు చేశారని అన్నారు. చెక్ డ్యామ్ లో నిర్మించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారని అన్నారు. ఇసుక పాలసీ ద్వారా గ్రామాలకు రెవెన్యూ అందే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ జూనియర్ కాలేజీ తెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట భిక్షం యాదవ రెడ్డి భయ్యం వెంకన్నముకుంద రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్కే వలి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆంజనేయులు నరేష్ రామ్మూర్తి పరుశరాములు సోమయ్య సైదులు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కోశాధికారిగా లింగ



నాగారం జూన్ 12 ప్రభాత వార్త: బిజెపి మండల కోశాధికారిగా నాగారం బంగ్లా గ్రామానికి చెందిన నీలం లింగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగారం బిజెపి మండల అధ్యక్షుడు కుంభం కరుణాకర్, బిజెపి జిల్లా నాయకులు మల్కాపురి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో కోశాధికారిగా ఎన్నికైన లింగయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కోశాధికారిగా ఎన్నికైనటువంటి లింగయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి తను శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాష బోయిన యాదగిరి, నరసింగ వెంకన్న, ఎల్లా చారి, చింటూ, నోముల యాకోబు, బొబ్బిలి కిరణ్, వంగూరి మహేష్, భార్గవ్, గణేషు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఆత్మకూరు(ఎం) జూన్ 12 ప్రభాతవార్త: రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల అన్నారు. మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డీలర్ కేంద్రాలను తనిఖీ చేసి, విక్రయ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డీలర్లందరూ విత్తనాలు అమ్మిన రైతులకి రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏడిఏ సుధా, బోధన్ పోచంపల్లి ఎంఏఓ శైలజ, ఆత్మకూరు(ఎం) ఎంఏఓ పూజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తోపుచర్ల రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరణ



మాడుగులపల్లి, జూన్ 12ప్రభాతవార్త: మండలంలోని, తోపు చర్ల, కేశవపురం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో, రైతుల భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు, వివిధ కారణాలతో ధరణి పోర్టల్ లో నమోదు కాని, భూముల వివరాలు, రైతుల వివరాలను, దరఖాస్తులను స్వీకరించి నమోదు చేసుకుంటున్నట్లు తహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తోపుచర్ల గ్రామంలో 416, కేశవాపురం లో 10 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.




## చికిత్స పొందుతూ మహిళ మృతి

మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త: వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన మహిళ మృతి చెందిన ఘటన గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ లో చోట చేసు కుంది.మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన చెవులపాటి జానకమ్మ (65) అనే మహిళ గత మూడు రోజుల క్రితం గుండెనొప్పితో జ్యోతి హాస్పిటల్ లో వైద్యం కోసం చేరారు.చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. అయితే జానకమ్మ మృతికి డాక్టర్ల నిర్లక్ష ్యమే కారణమని ఆరోపిస్తూ ఆమె కుటుంబసభ్యులు హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. అంతేగాక తమ తల్లి జానకమ్మచనిపోయినప్పటికీ నిర్ధారించకుండా డాక్టర్లు జాప్యం చేశారని అన్నారు.సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితినసమీక్షి ంచారు.ఈ విషయంపై జ్యోతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ ముప్పా రామారావు వివరణ ఇస్తూ జానకమ్మ మృతిలో డాక్టర్ల నిర్లక్ ్యం లేదన్నారు.ఆమెకు ఎంజోగ్రామ్ చేసి స్టెంట్లు వేసేందుకు ల్యాబ్ లోకి తీసుక వెళ్తుండగా రెండోసారి ఆకస్మికంగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించాలి



ఆత్మకూరు(ఎం) జూన్ 12 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. మండల కేంద్రంలో మాధ ధనలక్ష్మి ్మ, మజ్జిగ సుప్రియ పలువురు లబ్ధిదారులు పనులు ప్రారంభించగా... కాంగ్రెస్ నాయకులు పాల్గొని గురువారం భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మొదటి దశలో 42 మందికి మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతగాని మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న, స్వామి, నోముల యాదగిరి, వేముల గణేష్, తవిటి వనజ, పాల్గొన్నారు.

## సర్కారు బడులను బలోపేతం చేయడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్మిర్యాలగూడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). గురువారం ప్రారంభమవుతున్న 2025 విద్యా సంవత్సరం మొదటి రోజున ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి మిర్యాలగూడ, వాడపల్లి,దామరచర్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం తర్వాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. గతంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫార్మ్స్ అందజేయడంలో ప్రభుత్వం నిర్లక్ ్యంగా వ్యవహరించి పాఠశాలలు ప్రారంభమైన రెండు మూడు నెలల వరకు అందజేసే వారు కాదని, అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలకు పుస్తకాలు యూనిఫామ్స్ సరఫరా చేసి పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు అందజేసి మార్పునకు ముందడుగు వేశామని అన్నారు. స్థానంలో ఉంచాలని కోరారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలతో పాటు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్స్ సహకారంతోపాటు తన సొంత డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు

## మామిడి తోరణములతో మేళ్లచెరువు ప్రాధమిక పాఠశాల ప్రారంభం

మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల గురువారం మామిడి తోరణములతో , పండుగ వాతావరణంతో ఉత్సాహభరితంగా పాఠశాలనుప్రారంభించారు. విద్యార్థులంతా ఆనందోత్సాహాలతో తొలిరోజు పాఠశాలకు హాజరయ్యారు. ఈ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యాయులు వేనేపల్లి నర్సింహారావు,నాయని నాగేశ్వరరావు,ఓరుగంటి వాసవి,ధరావత్ శృతి,అర్వపల్లితోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు,స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు

## తాటి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి .

నాగారం జూన్ 12 ప్రభాత వార్త



తాటి చెట్ల ను నరికి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వర్ధమానుకోట గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల నాగయ్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట రెవెన్యూ పరిధిలోని నాగారం బంగ్లా వద్ద 8 తాటి చెట్లను నరికి వేయగా ఇట్టి విషయంపై వర్ధమానుకోట గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ కీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు బుధవారం విచారణ చేపట్టారు.తాటి చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) జూన్ 12 ప్రభాతవార్త:



మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ముత్తినేని ఎల్లమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ,గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, సుంకరి అంజయ్య, కొత్తపల్లి నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, ఆత్మకూరు మండలం టిఆర్ఎస్వి సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు, కొత్తపెల్లి కృష్ణమూర్తి, సుబ్బురు శ్రీను, కొత్తపెల్లి అశోక్, అల్లంశెట్టి రామచంద్ర, గజ్జెల్లి జానీ, గజ్జెల్లి కుమార్, నిరూట్ల నరేష్, కొత్తపెల్లి చంద్రయ్య, కొత్తపెల్లి యాదగిరి, జంపాల మచ్చగిరి, సుంకరి స్వామి తదితరులు పాల్గొన్నారు. .

## ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

రామన్నపేట, జూన్ 12 ప్రభాతవార్త



మండల కేంద్రానికి గొర్ల నాగరాజు, నకిరేకంటి గోపాల్ లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని గురువారం ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ సభ్యులు మిర్యాల మల్లేష్ ఆధ్వర్యంలో బాధితులకు ఎనిమిది వేల రూపాయిలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల క్రితం స్వర్గీయ మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రసన్న రత్నాకర్ బాబు రావుల దంపతుల పేరిట ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు, పలువురు బీద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా ఆరోగ్యానికి గురైన కార్యకర్తలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ వేమవరం సుధీర్ బాబు ఆధ్వర్యంలో వారికి అండగా ఉంటూ ఆర్థికంగా చేయూతనిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే భవిష్యత్తులో కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొడ్డు అలయ్య, గాదె రాము ,బాసాని రాజు, చిత్ర కంటి శివశంకర్, చిత్ర కంటి బద్రీనాథ్ ,బాణాల ప్రమోద్, బాసాని సతీష్, మనిమద్దె మధు, బొడ్డు నవీన్, గొర్ల సాయి ,గొర్ల నర్సింగరావు , సనికొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సరస్వతి విద్యాలయంలో అక్షరాభ్యాసం:

ఆత్మకూరు(ఎం) జూన్ 12 ప్రభాతవార్త:



సరస్వతి విద్యాలయం పునఃప్రారంభం సందర్భంగా గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమన్ని వైభవంగా నిర్వహించారు. సరస్వతీ విద్యాలయంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా పండితులు బ్రహ్మశ్రీ మూటకొండూర్ కార్తీక్ శర్మ మంత్రోచ్ఛరణాల మధ్య తల్లిదండ్రులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తౌర్ర విష్ణు, ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ, సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించి అన్నారు. సామూహిక అక్షరాభ్యాస వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యజమాన్యం చిన్నారులకు పండ్లు, పలకలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమిరిషెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్షి ్మ , ఉపేంద్ర, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నర్సరీలను ప్రత్యేక శ్రద్ధతో పెంచాలి

మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో నర్సరీలను, గతంలో నాటిన మొక ్కలను, పల్లె ప్రకృతివనములను పురవీధుల పరిశు భ్రత, శానిటేషన్ పనులను ఎంపిడివో ఖాజాఅజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నర్సరీలను ప్రత్యేక శ్రద్ధతో పెంచాలని, గ్రామ పురవీధులు, మురికి కాలువలు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



## నిరక్షరాశులను అక్షరాస్తులుగా తీర్చిదిద్దాలి.

తిరుమలగిరి జూన్ 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలో జ వివో ఏ లతో మండల విద్యాధికారి ఐ శాంతయ్య గురువారం నాడు నిరక్షరాస్తులను అక్షరాశులుగా తీర్చిదిద్దడం కోసం సమావేశం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలో చేయవలసిన పనుల గురించి నిర్మాణాత్మక పని విధానం లో చేయవలసిన బాధ్యతల గురించి, మధ్యాహ్న భోజన లో పరిశుభ్రత , పౌష్టికత గురించి ,అదేవిధంగా న్యూ ఇండియా ప్రోగ్రాం మరియు నిరక్షరాస్యత ను కలిగిఉన్న ఎస్ హెచ్ జి సభ్యుల ను గుర్తించి వారికి అదే ఎస్ హెచ్ జి లో యాక్టివ్ గా వున్న చదువు వొచ్చిన సభ్యురాలితో అనుసంధానం ( మ్యాచింగ్ బ్యాచింగ్) చేసి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన కార్యక్రమము గురించి తెలియజేయుట సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి రెండు రోజులలో అలాంటి వారిని గుర్తించి వివరాలు తెలపాలని సూచించారుఈ కార్యక్రమంలో ఏపీఎం మధుసూదన్ సిసి విజయలక్షి ్మ సిఎఫ్ లక్ష ్మణ్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన బెజవాడ వెంకటేశ్వర్లు.

సూర్యాపేట టౌన్, జూన్ 12, ప్రభాతవాం



్త:సూర్యాపేట జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర నాయకులకు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన నేను మునగాల మండలం రేపాల గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అమ్మమ్మ గారి ఊరైన బేతవోలు గ్రామంలో కుటుంబంతో వచ్చి స్థిరపడి, తొమ్మిదవ తరగతిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చేరి, కులవృత్తి చేసుకుంటూ ఆ గ్రామంలో తాళ్లూరి భద్రయ్య గారి నాయకత్వం లో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు, కార్యక్రమాలకు ఆకర్షితునై తోటి విద్యార్థి స్నేహితులైన అద్దోజు శ్రీనివాస్, ఎస్.డి. మహమ్మద్, జిల్లోజు వెంకటేశ్వర్లతో కలిసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరినాను. విద్యార్థి ఉద్యమంలో పాల్గొంటూ, ప్రజానాట్యమండలి కళాకారుడిగా, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలో జరిగిన భారీ బహిరంగ సభలలో వేలాది ప్రదర్శనల్లో పాల్గొని విద్యార్థి సంఘం, ప్రజానాట్యమండలి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అంచలంచలుగా ఎదుగుతూ, నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ 1982 సంవత్సరంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వం పొంది, గ్రామ రాజకీయాలలో కీలకపాత్ర పోషించినాను. కుటుంబ ఆర్థిక నేపథ్యంలో ఇంటర్ రెండవ సంవత్సరంలో చదువు మానివేసి కుటుంబాన్ని పోషించుకుంటూ, చిన్న తమ్ముని డాక్టర్ చదివించుకుంటూ, పార్టీ మండల సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ 2001లో మండల పార్టీ కార్యదర్శిగా ఎన్నికై 2012 వరకు ఏకధాటిగా మూడుసార్లు తిరిగి ఎన్నికైనను. ప్రముఖ సాయుధ పోరాట యోధులు దొడ్డా నరసయ్య నాయకత్వంలో నేటి రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్ స్ఫూర్తితో మండలంలో పార్టీని బలమైన శక్తిగా ఎదగడానికి కృషి చేసినాను. సూర్యాపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ గా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతూ, జిల్లా కార్యదర్శిగా గన్నా చంద్రశేఖర్ రెండవ మహాసభ తర్వాత 2020 మే నెలలో అనారోగ్యానికి గురికాగా, రాష్ట్ర నాయకత్వం విస్తృత జిల్లా కౌన్సిల్ తో మొదటిసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు.

# గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ జూన్ 12 ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంత మహిళలకు నైపుణ్యాలను అందించి ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలనె లక్ష ్యంతో పిక్కి లేడీస్ ఆర్గనైజేషన్ ఫ్లో హైదరాబాద్ శాఖ లక్ష ్యం అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రామీణ నైపుణ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఫ్లో జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మ, జిల్లా విద్యాధికారి రమణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, ఫ్లో హైదరాబాద్ చైర్ పర్సన్ ప్రతిభాకుందా, స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, "నైపుణ్యం అనేది విద్యకన్నా ముఖ్యమైనదని సరైన నైపుణ్యాలతో వ్యక్తి ఆర్థికంగా, స్వతంత్రంగా ఎదగాలని అన్నారు. ఫ్లో నిర్వహిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషియన్, డిజిటల్ లిటరసీ, పెళ్లిళ్లకు సంబంధించిన కోర్సులను ప్రశంసించారు. త్వరలో డ్రైవింగ్ శిక్షణ కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫ్లో జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మ మాట్లాడుతూ,!!"భారతదేశ అభివృద్ధికి మహిళల ఆర్థిక భాగస్వామ్యం తప్పనిసరి అని ఈ నైపుణ్య కేంద్రం ద్వారా మహిళలు ఎదగాలన్నదే మా ఆశయం అని అన్నారు. ఫ్లో హైదరాబాద్ చైర్‌పర్సన్ ప్రతిభ కుందా మాట్లాడుతూ,!!"ఇది ఒక శిక్షణ కేంద్రం మాత్రమే కాదు, ఇది గ్రామీణ మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక




స్వావలంబనకు దారితీసే మార్గం అని, ఒక మహిళను సాధికారత కలిగించటం అంటే, ఒక కుటుంబం ఎదిగించడం" అని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ప్రతి కోర్సులో 45 రోజుల పాటు 200 మంది మహిళలకు శిక్షణ ఉంటుందని. ఏడాది కాలంలో మొత్తం 2 వేల మంది మహిళలకు శిక్షణ ఇవ్వాలన్నది ఫ్లో లక్ష ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం కీర్తి రెడ్డి, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవలు

*మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు, హారతులు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, దత్తాత్రేయస్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో కొంకపాక శివవి ష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు మండలంలో 24 ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం

## - విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

*మేళ్లచెరువు జూన్ 12 ప్రభాతవార్త*

మండలంలో గురువారం పండుగ వాతావరణంతో 24 ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. 1.మేళ్లచెరువులో, 2, కందిబండ, 3.రేవూరు, 4.రామాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 5.కస్తూరిబా బాలికల పాఠశాల, 6.వెంకటరామాపురం, 7.వేపలమాధవరం, 8.వెల్లటూరు, 9.హేమ్లతండా ప్రాధమికోన్నత పా ఠశాలలు, 10.ఎ్ర రగట్టుతండా, 11.మేళ్లచెరువు, 12.మేళ్లచెరువు హరిజనవాడ, 13.మేళ్లచెరువులో ఉర్దూ పాఠశాల, 14.రేవూరు, 15. రేవూరు హరిజనవాడ, 16.రామాపురం, 17.రామాపురం హరిజనవాడ, 18.య ఎతిరాజపురంతండా, 19.దుబ్బతండా, 20.కప్పలకుంటతండా, కిందితండాలో, 21.గాందీనగర్‌తండాలో, 22.కందిబండ, 23.నల్లబ ండగూడెం, 24.మంగలికుంటతండాలో ప్రాధమిక పాఠశాలలు మొత్తం మీద 24 పాఠశాలలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజునే విదా ్యర్థులకు ఆనందోత్సాహాల మధ్య పాఠ్యపుస్తకాలను, నోటుపుస్తకాలను, స్కూల్ యూనిఫాం, ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార ్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంక టరెడ్డి



, ప్రధానోపాధ్యాయులు గంప అనిల్‌కుమార్, షేక్ ఫాతిమాబేగం, భూక్య రాములునాయక్, పసుపులేటి హరిత, ఉల్లంగుంటి రామకోటేశ్వరరావు, కొత్త నాగేశ్వరరావు, శ్రీనివాసనాయక్, లకావత్ రమేష్, దేవరం శ్రీధర్, వేనేపల్లి నర్సింహారావు, ఆకుల కోటేశ్వరరావు, షమీనా, షేక్ షరీఫ్, బాణోత్ మాన్‌సింగ్, గుగులోతు బాలయ్య, నాగెళ్ల నర్సింహారెడ్డి, బాడిస పుల్లయ్య, బొర్రా వీరయ ్య, గండు వీరస్వామి, రేటోజు బ్రహ్మచారి, సాలె సుధాకర్, కాసర్ల రమేష్, సాయిని రమేష్‌తోపాటు ఉపా ధా ్య యుల ం, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తోపుచర్ల రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరణ



*మాడుగులపల్లి, జూన్ 12ప్రభాతవార్త*

మండలంలోని, తోపు చర్ల, కేశవపురం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో, రైతుల భూసమస్యలపై దరఖాస్థులను స్వీకరించి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు, వివిధ కారణాలతో ధరణి పోర్టల్ లో నమోదు కాని, భూముల వివరాలు, రైతుల వివరాలను, దరఖాస్తులను స్వీకరించి నమోదు చేసుకుంటున్నట్లు తహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో తోపుచర్ల గ్రామంలో 416, కేశవాపురం లో 10 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# జాతరలా ఏరువాక ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

*దామరచర్ల, జూన్ 12 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). దామరచర్ల మండలంలోని వీర్లపాలెంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఖిఏరువాకఖి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని గుర్తుచేశా రు. పొలంలో దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కర్షకుల పండగ ఏరువాక పౌర్ణమి అని, ప్రకృతిని, భూమిని గౌరవించడం దీని ముఖ్య ఉద్దేశ్యమనిఅన్నారు. వర్ష రుతువు ఆరంభం లో




తొలకరి చినుకు కోసం రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు భూమి పూజ చేస్తారని, నాగలి, ఎద్దులు, ఇతర సేద్యానికి సంబంధించినపనిముట్లను పూజిస్తారని తెలిపారు. ఇది వ్యవసాయం, ప్రకృతి మధ్య సంబంధాన్ని గుర్తుచేస్తుందని అన్నారు. రైతులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సాయం, మద్దతు ధర ఇస్తుందన్నారు. నిరంతర పర్యవేక్షణతో కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా తగు చర్యలుచేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు చల్లాఅంజిరెడ్డి, బంటు కిరణ్, మాజీ ఉపసర్పంచ్ నాగు నాయక్, అడిషనల్ ఏడి సైదా నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు , రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

